నిర్భయవార్త తెలుగు దినపత్రిక
NIRBHAYA VARTHA
Digital Editions
www.nirbhayavaartha.com
http://nirbhayavaartha.com

# నిర్భయవార్త
తెలుగు దినపత్రిక
NIRBHAYA VARTHA TELUGU DAILY



**విలేకరులు కావలెను**
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రవ్యాప్తంగా వెలువడుతున్న "నిర్భయవార్త" తెలుగు దినపత్రికకు జర్నలిజంపై ఆసక్తి కలిగి, అన్ని జిల్లాల నుండి బ్యూరో ఇన్‌చార్జ్‌లు, స్టాఫ్ రిపోర్టర్లు, ఆర్‌సి ఇంచార్జ్‌లు మండలాల వారిగా విలేకరులు కావలెను.
సంప్రదించండి
సెల్ : 7799013939



సంపుటి : 12 సంచిక : 317 రంగారెడ్డి | గురువారం 12 మార్చి 2026 | ఎడిటర్ : బవనారి రవికుమార్ | పేజీలు : 8 | వెల : రూ॥ 1-00
Circulated To : ★ Hyderabad ★ Ranga Reddy ★ Nizamabad ★ Warangal ★ Mulugu ★ Shadnagar ★ Yadadri ★ Nalgonda ★ Karimnagar ★ Khammam ★ Medak ★ Sangareddy ★ Siddipet ★ Medchal ★ Jagityal ★ Vemulawada





# గ్యాస్ గోస

## హైదరాబాద్ హాస్టళ్లు, పీజీల్లో మెనూ చేంజ్

### బేసిక్ ఫుడ్ మాత్రమే అంటున్న ఐటీ కారిడార్ హాస్టళ్లు
### ముంబైలో మూత దిశగా 50% హోటళ్లు
### కోల్ కతాలో 5 వేల రెస్టారెంట్లు బంద్
### డొమెస్టిక్ గ్యాస్ సరఫరాకు ప్రభుత్వ ప్రాధాన్యం
### నాలుగు కేటగిరీలుగా విభజించి సరఫరా
### ఆరు నెలల రికార్డు పరిశీలించి బుకింగ్!

హైదరాబాద్, మార్చి 11 నిర్భయవార్త ప్రతినిధి : ఇరాన్ అమెరికా ఉద్రిక్తతల కారణంగా ఎల్పీజీ సరఫరాలపై తీవ్ర ప్రభావం పడుతోంది. హోర్మూజ్ జలసంధి మార్గంలో రవాణి అంతరాయాలు ఏర్పడటంతో భారత్‌లో గ్యాస్ సరఫరా సంక్షోభం ఎదురైంది. వంట గ్యాస్ కొరత తలెత్తకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుగా ఇంటి వినియోగానికి ప్రాధాన్యం ఇవ్వటంతో హెూటళ్లు, రెస్టారెంట్లు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నాయి. సరఫరా పరిస్థి తి రెండు రోజుల్లో మెరుగుపడకపోతే ముంబైలో సుమారు 50 శాతం హోటళ్లు కార్యకలాపాలు నిలిపివేయాల్సి వస్తుందని హోటల్ రంగం ప్రతినిధులు హెచ్చరిస్తున్నారు. కోల్కతాలో ఇప్పటికే 5 వేలకు పైగా రె స్టారెంట్లు మూతపడినట్లు సమాచారం. పడె, ఢిల్లీ, హైదరాబాద్ వంటి నగరాల్లో అనేక రెస్టారెంట్లు మెనూలను తగ్గించగా, కొన్నిచోట్ల టీ, కాఫీ మాత్రమే అందించాల నే పరిస్థితి ఏర్పడింది. హైదరాబాద్ లోని హోటళ్లు, టిఫిన్ సెంటర్లపైనా గ్యాస్ ఎఫెక్ట్ పడింది. హాస్టళ్లు మెనూ మార్చేశాయి కేవలం బేసిక్ ఫుడ్ మాత్రమే అందిస్తు న్నాయి. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని దేశంలో సహజ వాయువు పంపిణీని నియంత్రించేందుకు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ మార్గ దర్శకాల ప్రకారం గ్యాస్ వినియోగాన్ని నాలుగు ప్రాధాన్య కేటగిరీలుగా విభజించా రు. మొదటి ప్రాధాన్య కేటగిరీలో గృహాలకు సరఫరా అయ్యే పైప్ సహజ వాయువు, రవాణాకు వినియోగించే సీఎన్జీ, ఎల్పీజీ ఉత్పత్తి యూనిట్లు, పైప్లైన్ కంప్రెసర్ ఇంధనం, గ్యాస్ పైప్లైన్ వ్యవస్థ నిర్వహణ అవసరాలు ఉన్నాయి. ఈ రంగాలకు గత ఆరు నెలల సగటు వినియోగం ప్రకారం 100% సరఫరా కొనసాగుతుంది. రెండో ప్రాధాన్యకేటగిరీలో ఎరువుల కర్మాగారాల ను ఉంచారు. వీటికి గత ఆరు నెలల సగటు వినియోగంలో సుమారు 70 శాతం గ్యాస్ సరఫరా అందుతుంది. దేశంలో ఎరువుల ఉత్పత్తి అంతరాయం లేకుండా కొనసాగేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్ర భుత్వం తెలిపింది. జాతీయ గ్యాస్ గ్రిడ్కు అనుసంధానమైన టీ పరిశ్రమలు, తయారీ యూనిట్లు, ఇతర పారిశ్రామిక వినియోగ దారులకు గత ఆరు నెలల సగటు వినియోగంలో సుమారు 80 శాతం మాత్రమే గ్యాస్ సరఫరా చేయాలని మార్గదర్శకాల్లో పేర్కొ న్నారు. గ్యాస్ పంపిణీ సంస్థలు కూడా సర ఫరాను జాగ్రత్తగా నిర్వహించాలని కేంద్రం ఆదేశించింది. దీంతో వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు కనీసం 80 శాతం సరఫరా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సూచించింది.

# యువరాజుకు అవగాహన లేదు: మోదీ



ఎర్నాకులం, మార్చి 11 నిర్భయవార్త :కాంగ్రెస్ యువరాజు రాహుల్ గాంధీకి అవగాహన లేదని ప్రధాని నరేంద్ర మోడీ విమర్శలు సంధించారు. కేరళలోని ఎర్నాకులంలో ప్రధాని మోడీ పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోడీ మాట్లాడుతూ.. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీతో పాటు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని ప్రధాని మోడీ మండిపడ్డారు. దేశ యువతపై ఆయనకు అవగాహన లేదంటూ రాహుల్ తీరును ఎండగట్టారు. దేశ అభివృద్ధిని కాంగ్రెస్ యువరాజు చూడలేక పోతున్నారంటూ రాహుల్ తీరుపై మండిపడ్డారు.యుద్ధం పేరుతో తనను కాంగ్రెస్ పార్టీ దూషిస్తోందని తెలిపారు. ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంపై కాంగ్రెస్, వామపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు. గల్ఫ్‌లో భారతీయులు చిక్కుకోవాలని కాంగ్రెస్ పార్టీ కోరుకుంటుందన్నారు. ఆయా దేశాల్లోని భారతీయులను కాపాడేందుకు కేంద్రం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

# లొంగిపోయిన 108మంది మావోయిస్టులు




ఛత్తీస్‌గఢ్, మార్చి 11 నిర్భయవార్త : ఛత్తీస్‌గఢ్ లో మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. రాష్ట్రంలోని జగదల్‌పూర్‌లో ఇవాళ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీకి చెందిన 108 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఆపరేషన్ కగార్ గడువు సమీపిస్తున్న నేపథ్యంలో, కీలక నేతల సరెండర్లతో సతమతమవుతున్న మావోయిస్టు పార్టీకి ఇది మరో పెద్ద ఎదురుదెబ్బ. వీరితో పాటు భారీగా ఆయుధాల డంప్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.



## రాష్ట్ర గవర్నర్‌గా ప్రతాప్ శుక్లా ప్రమాణం

హైదరాబాద్, మార్చి 11 నిర్భయవార్త : రాష్ట్ర కొత్త గవర్నర్ గా శివ ప్రతాప్ శుక్లా ప్రమాణస్వీకారం చేశారు. లోక్ భవన్ లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్.. ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీలు, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం అనంతరం సీఎం రేవంత్ రెడ్డి శివ ప్రతాప్ శుక్లాకు బొకే ఇచ్చి విషెస్ తెలిపారు. కాగా ఇది వరకు గవర్నర్ గా పని చేసిన జిష్ణుదేవ్ వర్మ మహారాష్ట్రకు బదిలీ అయ్యిన విషయం తెలిసిందే.

# ప్రధాని మోదీ వైఫల్యాలపై మాట్లాడడానికి స్పీకర్ అనుమతివ్వలేదు: రాహుల్ గాంధీ



ఢిల్లీ, నిర్భయవార్త : లోక్‌సభ స్పీకర్ అంటే ఇంతకు ముందు తనకు చాలా గౌరవం ఉండేదని, కానీ గత సమావేశాల్లో తొలిసారి విపక్ష నేతను మాట్లాడనివ్వలేదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. లోక్‌సభ స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం సందర్భంగా జరిగిన చర్చలో రాహుల్ గాంధీ మాట్లాడారు. చాలా అంశాల్లో మోదీ రాజీ పడ్డారని ఇంతకుముందే చెప్పానని, ప్రధాని మోదీ వైఫల్యాలపై మాట్లాడడానికి స్పీకర్ అనుమతించడం లేదని రాహుల్ అన్నారు. కాగా, లోక్‌సభలో రాహుల్ ప్రసంగంపై బీజేపీ నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఎప్పుడూ, ఏ విషయంలోనూ రాజీ పడలేదని బీజేపీ నేత రవిశంకర్ ప్రసాద్ అన్నారు. ప్రచురించని పుస్తకం గురించి సభలో మాట్లాడడంతోనే వివాదం మొదలైందని, స్పీకర్‌ను రాహుల్ చాలాసార్లు అవమానించారని అన్నారు. స్పీకర్‌పై అవిశ్వాసం ఎప్పుడు పెట్టాలో గతంలో నెహ్రూ కూడా చెప్పారని, ఆరోపణలకు రుజువులు ఉంటేనే స్పీకర్‌పై అవిశ్వాసం పెట్టాలని రవిశకంర్ ప్రసాద్ సూచించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేతలకు మాట్లాడే అవకాశం చాలా ఎక్కువగా లభించిందని అన్నారు. రవిశంకర్ వ్యాఖ్యలకు ఆ తర్వాత రాహుల్ కౌంటర్ ఇచ్చారు. లోక్‌సభ అనేది ఒక నేతకు లేదా ఒక పార్టీకి సంబంధించినది కాదని, దేశం మొత్తానికి సంబంధించినదని అన్నారు. కాంగ్రెస్ నేతలు ఎప్పుడు మాట్లాడదామనుకున్నా, స్పీకర్ తగిన సమయం కేటాయించలేదని విమర్శించారు. ఓం బిర్లా వ్యక్తిగతంగా మంచి వారేనని, అయితే ఆయన చేతులు కట్టేసి ఉన్నాయని, అలాంటి పరిస్థితుల్లో ఎవరూ నిష్పక్షపాతంగా పని చేయలేరని కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ అన్నారు. హోం మంత్రి అమిత్ షా ఎన్నో సార్లు స్పీకర్ గదిలోకి వెళ్లి సూచనలు చేశారని తెలిపారు.

# దానం నాగేందర్, కడియం శ్రీహరికి ఊరట



హైదరాబాద్, మార్చి 11 నిర్భయవార్త ప్రతినిధి : ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సంచలన తీర్పు ఇచ్చారు. ఈ ఇద్దరు ఎమ్మెల్యేలపై వేసిన అనర్హత పిటిషన్లను స్పీకర్ డిస్మిస్ చేశారు. వీరు పార్టీ మారినట్లు ఆధారాల్లేవని.. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా వారిద్దరూ బీఆర్ఎస్ పార్టీలో ఉన్నట్లు స్పీకర్ ప్రకటించారు.దానం నాగేందర్, కడియం శ్రీహరి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేలుగా గెలిచిన విషయం తెలిసిందే. ఆ తరువాత వారు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆరోపణలు వచ్చాయి. పార్టీ ఫిరాయింపుల చట్టానికి వ్యతిరేకంగా వీరు పని చేస్తున్నారని.. వీరి శాసనసభ సభ్యత్వంపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్, బీజేపీ నుంచి పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారం విచారణ చేపట్టారు. ఈ విచారణలో తాము ఇప్పటికీ బీఆర్ఎస్‌లోనే ఉన్నామని, పార్టీ మారలేదని దానం నాగేందర్, కడియం శ్రీహరి స్పష్టం చేశారు.
దానం, కడియం వాంగ్మూలాలను పరిగణనలోకి తీసుకున్న స్పీకర్.. వీరిద్దరినీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే గుర్తిస్తున్నట్లు ప్రకటించారు. అనర్హత వేటు పిటిషన్లను కొట్టేశారు. దీంతో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు ఊరట లభించినట్లయ్యింది.

నిర్భయవార్త

సంపాదకీయం

గురువారం 12, మార్చి 2026

# 'గ్యాస్' కల్లోలం

గ్యాస్ భారం మోయలేం. పశ్చిమాసియాలో ఇజ్రాయిల్, అమెరికా రేపిన మంటలు సామాన్యుడి జీవితంలో కల్లోలం సృష్టిస్తున్నాయి. మన దేశంలో తగినన్ని చమురు, వంట గ్యాస్ నిల్వలున్నాయని ప్రకటిస్తూనే... ప్రజలపై కేంద్ర ప్రభుత్వం భారాలు మోపడం దారుణం. గృహ వినియోగ సిలిండర్‌పై రూ.60, వాణిజ్య గ్యాస్‌పై రూ.115 పెంచేసింది. వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారులకు గ్యాస్ సరఫరా నిలిచిపోగా, గృహ వినియోగదారులు 25 రోజుల తరువాతే బుక్ చేసుకోవాలని ఆంక్షలు పెట్టడం అన్యాయం. మన ప్రధానికి ఆప్త మిత్రులు ట్రంప్, నెతన్యాహు యుద్ధోన్మాదంతో అడ్డూ అదుపూ లేకుండా సాగిస్తున్న నరమేధంతో ప్రపంచ శాంతికి ముప్పుగా మారడంతోపాటు ఇంధన సంక్షోభానికి కారణమయ్యారు. ప్రపంచంలోనే అత్యధిక చమురు క్షేత్రాలు, రేర్ ఎర్త్ ఉన్న దేశాలనూ కబళించడంలో భాగంగా వెనిజులా అధ్యక్షుడి కిడ్నాప్‌నకు పాల్పడిన అమెరికా... అదే తరహాలో ఇరాన్ నాయకత్వాన్ని మార్చేందుకు ప్రయత్నించింది. సుప్రీం లీడర్ సహా అగ్ర నాయకత్వాన్ని హత్య చేస్తే.. తాము కోరుకున్న తోలుబొమ్మ ప్రభుత్వం కొలువుదీరుతుందనుకున్న యుఎస్, ఇజ్రాయిల్ ఆశలు గత 11 రోజుల ఇరాన్ ప్రతిఘటనతో కల్లలయ్యాయి. ఇరాన్‌లో వందలమంది బాలికలుసహా వెయ్యిమందికిపైగా అమాయకులను పొట్టనపెట్టుకున్న ఇరు దేశాలు... అక్కడి ఆయిల్ డిపోలనూ, చమురు వనరులనూ నాశనం చేస్తున్నాయి. అమెరికా మిలట్రీ బేస్‌లపై ఇరాన్ చేస్తున్న ప్రతి దాడుల్లోనూ ఆయా దేశాల్లోని చమురు వనరులకూ నష్టం వాటిల్లుతోంది. హార్మోజ్ జలసంధిని మూసివేయడంతో ప్రపంచవ్యాప్తంగా 20 శాతం చమురు సరఫరా నిలిచిపోయింది. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా రోజుకు రెండు కోట్ల బారెల్స్ సరఫరా ఆగిపోయింది. 100 డాలర్లకు పైగా చమురు ధరలు ఎగబాకాయి. యుద్ధం కొనసాగితే 200 డాలర్లకు పైగా పెరిగే ప్రమాదముందన్న హెచ్చరికలు ప్రపంచానికి ఆందోళన కలిగించేవే. మనదేశ వంట గ్యాస్ (ఎల్‌పిజి) అవసరాల్లో 85 నుంచి 90 శాతం మధ్య ప్రాచ్యం నుంచి దిగుమతి చేసుకుంటుండగా, అందులో హార్మోజ్ జలసంధి మార్గంలో రావాల్సిన 54 శాతం సరఫరా నిలిచిపోయింది. అమెరికా, ఇజ్రాయిల్ దుందుడుకు చర్యలతో దాదాపు మధ్యప్రాచ్యంలోని దాదాపు 14 దేశాలు యుద్ధ ప్రభావానికి గురయ్యాయి. ఆ మేరకు చమురు, గ్యాస్ ఉత్పత్తి నిలిచిపోయింది. భారత దేశంలో చమురు కొరత లేదని కేంద్రం మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నా.. సరఫరాపై ఆంక్షలు పెడుతోంది. 25 రోజుల తరువాతే గృహ వినియోగదారులు గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని ఆదేశించింది. బ్లాక్‌మార్కెట్‌లో సిలిండర్లు భారీ ధరకు అమ్ముకుంటున్న పరిస్థితీ ఉంది. హోటళ్లు, పారిశ్రామిక అవసరాలకు సరఫరా నిలిచిపోయింది. బెంగళూరు, చెన్నై, ముంబైసహా పలు నగరాల్లో 20 శాతం నుంచి 50 శాతం హోటళ్లు, మెస్‌లు, రెస్టారెంట్లు మూసివేశారు. చాలాచోట్ల టీ, కాఫీలకే పరిమితమయ్యారు. హాస్టళ్లు, మెస్‌లపై ఆధారపడిన విద్యార్థులు, చిరుద్యోగులు నానా అవస్థలు పడుతున్నారు. నిరంతరం ధరల పెరుగుదల, క్షీణిస్తున్న వాస్తవ ఆదాయాలతో కుంగిపోతున్న మధ్య తరగతి, శ్రామికులకు ఈ పరిణామాలు శరాఘాతం. తన ప్రజా వ్యతిరేక విధానాలను కట్టిపెట్టి పెంచిన ధరలను కేంద్రం తగ్గించాలి. వంట గ్యాస్‌పై పన్నుల ద్వారా వచ్చే ఆదాయాన్ని వదులుకోవాలి. ఎల్‌పిజి సమస్యల పరిష్కారానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కేరళ, తమిళనాడు, కర్ణాటక తదితర ప్రభుత్వాలు ఇప్పటికే కేంద్రాన్ని కోరాయి. అమెరికా సామ్రాజ్యవాద విధానాల ముందు లొంగిపోయిన మోడీ ప్రభుత్వం... పశ్చిమాసియా వివాదమే గ్యాస్ కొరతకు, ధరల పెంపునకు కారణమమని సమర్థించుకోవడం దాని స్వయంకృత అపరాధాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నమే. యుఎస్-ఇజ్రాయిల్ యుద్ధోన్మాద విధానాలను ప్రతిఘటించాలి. పెట్రోలు, వంట గ్యాస్ కొరతను నివారించడంతోపాటు ధరల పెంపును తక్షణమే ఉపసంహరించుకోవాలి. ఎల్‌పిజి కొరతను సమీక్షించేందుకు కమిటీ వేశామని తాజాగా కేంద్రం ప్రకటించింది. కమిటీలతో కాలయాపన చేయకుండా సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్రానిదే.

# విచ్చలవిడిగా ఖనిజాల లూటీ ..కాగ్ నివేదిక



భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) 2017-2023 సంవత్సరాలకుగాను ఖనిజాలు, పోలవరం ప్రాజెక్టు, పన్నులు, పరిశ్రమలు, రోడ్లు, భవనాలు, వాణిజ్యం, కార్మికుల, మహిళా శిశు సంక్షేమం, పర్యాటకం వంటి వాటిపై నిర్వహించిన 6 ఆడిట్ నివేదికలను ఇటీవల బహిరంగపరిచింది. నాటి తెలుగుదేశం, వైసిపి ప్రభుత్వాల హయాంలో అవినీతి, అక్రమాలు ఏ స్థాయిలో సాగాయో ఈ నివేదికలో స్పష్టం చేస్తున్నాయి. తమ అక్రమాలను కప్పిపుచ్చుకోవటానికి రెండు పార్టీలూ పరస్పరం విమర్శలు గుప్పించుకుంటూ ప్రజలను తప్పుదారి పట్టించేలా వ్యవహరిస్తున్నాయి. రాష్ట్రంలో విచ్చలవిడిగా సాగుతున్న ఖనిజాల లూటీపై కాగ్ తీవ్ర స్థాయిలో స్పందించింది. వైసిపి, టిడిపి ల పాలనలో విచ్చలవిడిగా ఖనిజాలను కొల్లగొట్టారని కాగ్ నివేదిక బట్టబయలు చేసింది. ఈ రాజకీయ దోపిడి వల్ల ఖనిజాల తవ్వకం నుండి రావాల్సిన ఆదాయంలో ఏమాత్రం పెరుగుదల లేదు. ప్రతి ఏడాది రూ.1600 కోట్లకు మించి ఆదాయం రావడం లేదని కాగ్ నివేదిక పేర్కొన్నది. కాగ్ తనిఖీ చేసి వెల్లడించిన వాస్తవాలు చూస్తే దిమ్మదిరిగి పోతుంది. మొత్తం ఖనిజ రాయితీ దరఖాస్తుల నుండి మైనింగ్ లీజుల మంజూరు వరకు మైనింగ్ విధానం అత్యంత లోపభూయిష్టంగా వుందని, ఏమాత్రం పారదర్శకత లేదని ఆక్షేపించింది. గనుల శాఖల వద్ద మైనింగ్ లీజులకు సంబంధించి కీలకమైన రికార్డులు, డేటా కూడా లేదని తెలిపింది. లీజు కాలం అయిపోయినా అనధికారికంగా మైనింగ్ నిరాటంకంగా దోచుకెళుతున్నారని వీటిని నివారించే చర్యలు లేకుండా పోయాయని ఎత్తిచూపింది. లీజు మైనింగ్ ఒప్పందాలు కూడా సకాలంలో చేయడంలేదని, కొన్ని లీజుల ఒప్పందాలు రికార్డుల్లో అసలు నమోదు కావడం లేదని తెలిపింది. పర్యావరణ నిరభ్యంతర పత్రం (ఎన్.ఒ.సి) లేకుండానే ఖనిజాలు తవ్వేస్తున్నారని, లీజుల ఒప్పందంలో పేర్కొన్న ఖనిజ పరిమాణం కంటే ఎక్కువ తవ్వకాలు యథేచ్ఛగా సాగిపోతున్నాయని గుర్తించింది. 2017-22 మధ్య 159 మంది లీజుదారులు ఎన్.ఒ.సి లేకుండానే ఖనిజాన్ని తవ్వి తరలించారు. వారిపై రూ.254 కోట్లు జరిమానా విధించకుండా పాలకులు అడ్డుపడ్డారు. పైపెచ్చు జరిమానాలు విధించినా పాలకులు పున:సమీక్షల పేర భారీగా తగ్గిస్తున్నారని, ఉదాహరణకు 31 కేసుల్లో అధికారులు రూ.84.18 కోట్ల జరిమానా విధిస్తే దానిని పాలకులు రూ.9.85 కోట్లకు తగ్గించారని పేర్కొన్నది. లీజుల అద్దెను పెరిగిన ధరతో వసూలు చేయకపోవడం, పూచీకత్తు ధరావత్తు స్వల్పంగా వసూలు చేయడం, జప్తులు చేయకపోవడం, చిన్న తరహా ఖనిజాలను పెద్ద తరహా ఖనిజాలుగా అక్రమంగా వర్గీకరించడం వంటి వాటి వల్ల వందల కోట్లు ఆదాయం ప్రభుత్వం కోల్పోతున్నదని పేర్కొన్నది. ప్రతి ఏడాది మైనింగ్ లీజులన్నింటిని తనిఖీలు చేయాలి. కానీ ఐదేళ్ల కాలంలో 8,939 లీజుల్లో కేవలం 5,953 లీజుల్లోనే తనిఖీలు జరిపారు. 2017-20 మధ్య అసలు తనిఖీలే జరపలేదు. ఇక జి.పి.ఎస్ లేకుండానే మైనింగ్ రవాణా వాహనాలకు పర్మిట్లు ఇస్తున్నారని, అసలు జి.పి.ఎస్ వ్యవస్థనే ఉద్దేశపూర్వకంగా అమలు చేయడం లేదని, సి.సి కెమెరాలు కూడా పెట్టటం లేదని వీటన్నిటి వల్ల భారీగా అక్రమ మైనింగ్ పెరిగిందని వివరించింది. 2017-22 మధ్య సీనరేజ్ ఫీజులపై 2 శాతం చొప్పున ఖనిజాన్వేషణ ట్రస్టు (మెరిట్)కు, ఎ.పి ఖనిజాభివృద్ధి సంస్థ (ఎ.పి.ఎం.డి.సి) అమ్మకాల టర్నోవర్‌లో 10 శాతం మెరిట్ ఫండ్‌కు జమ చేయాలి. ఆడిట్ కాలంలో లీజుదారుల నుండి రూ.476.55 కోట్లు వసూలు చేయలేదని గుర్తించి ంది. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో జరుగుతున్న జాప్యం, నిర్మాణ పనుల్లో తప్పిదాలు, నిబంధనలు ఉల్లంఘించి అంచనాలను సవరించడం, నామినేషన్, రీ టెండరింగ్ పద్ధతుల్లో నియమాలు, నిబంధనలను మార్చేయడం, వీటిల్లో జరిగిన అవినీతి, అక్రమాలు, ఆశ్రిత పక్షపాతం వంటి వాటిపై చాలా విస్తృత స్థాయిలో కాగ్ ఆడిట్ జరిపింది. రాష్ట్ర ప్రాజెక్టుగా 2004-5లో నిర్మాణం ప్రారంభించి ఆ తరువాత 2014 ఆంధ్రరాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టంలో భాగంగా దీనిని జాతీయ ప్రాజెక్టుగా కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టాలని ప్రకటించినప్పటికీ గడిచిన 17 ఏళ్లలో హెడ్‌వర్క్స్ పనులు, కుడి, ఎడమ కాలువల నిర్మాణాలు అసంపూర్ణంగా ఉన్నాయని అసంతృప్తిని వ్యక్తంచేసింది. ప్రాజెక్ట్ నిర్మాణం సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డి.పి.ఆర్) నిర్మాణ షెడ్యూల్ ప్రకారం చేపట్టడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించింది. దీనివల్ల వందల కోట్ల ప్రాజెక్ట్ నిధులు దుర్వినియోగం అయ్యాయని ఎత్తిచూపింది. వాస్తవంగా ప్రాజెక్ట్ డి.పి.ఆర్ ప్రణాళిక ప్రకారం డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి ముందే గోదావరి నదీ ప్రవాహాన్ని స్పిల్ వే, స్పిల్ ఛానల్ ద్వారా మళ్లించే నిర్మాణాలను పూర్తి చేయాలి. దీనికి విరుద్ధంగా డయాఫ్రం వాల్ నిర్మాణాలు చేపట్టడం వల్ల, వరదల వల్ల డయాఫ్రమ్ వాల్ ధ్వంసమైందని తెలిపింది. దీనికి రూ.339.77 కోట్లు మూల్యం చెల్లించాల్సి వచ్చిందని, ఆ తరువాత దీనిని సరిచేయటానికి రూ.2020.05 కోట్లు, కాపర్ డ్యాం రక్షణకు మరో రూ.148.50 కోట్లు ఖర్చు చేయాల్సి వచ్చిందని కాగ్ పేర్కొన్నది. ప్రాజెక్ట్ కుడి, ఎడమ కాలువల తవ్వకాల సందర్భంగా వచ్చే మట్టిని పెద్ద ఎత్తున అక్రమంగా తరలించుకుపోయి అమ్ముకున్నారని, దీనివల్ల ప్రభుత్వం సుమారు రూ.1,660 కోట్ల ఆదాయం నష్టపోయిందని ఎత్తి చూపింది. 2013 భూసేకరణ చట్టం ప్రకారం పునరావాసం, ఉపాధి, న్యాయపరిహారం, పారదర్శక హక్కులు వంటివి చట్టంలో నిర్దేశించిన విధంగా ప్రాజెక్ట్ నిర్వాసిత కుటుంబాలకు అందించారా? లేదా? అని అంచనా వేయటానికి క్షేత్ర స్థాయిలో లబ్ధిదారులు, సౌకర్యాలపై కూడా ప్రత్యేక సర్వే నిర్వహించడం చాలా ముఖ్యమైన అంశం. నిర్వాసితుల పునరావాసం, సదుపాయాలపై పర్యవేక్షణకు చట్ట ప్రకారం నియమించాల్సిన కమిటీని నేటికీ ఏర్పాటు చేయకపోవటాన్ని తీవ్రంగా తప్పు పట్టింది. జలవిద్యుత్ కేంద్ర పనులు, టెండర్లలో పారదర్శకత లోపించిందని, 2023 మార్చి నాటికి కేవలం 17 శాతం మాత్రమే పనులు పూర్తయ్యాయని అసంతృప్తి వ్యక్తం చేసింది. అలాగే మొత్తం ప్రాజెక్టుకు 1,67,765 ఎకరాలు భూమిని సేకరించాలని నిర్ణయించుకోగా, ఇప్పటికీ 1,13,119 ఎకరాలు (67.43 శాతం) మాత్రమే సేకరించారని, ఇంకా 54,646 ఎకరాలు సేకరించాల్సి ఉందని చెప్పింది. 2013 భూసేకరణ పునరావాసం, ఉపాధి కల్పన, న్యాయ పరిహారం, పారదర్శక హక్కులు చట్టంలో నిర్దేశించిన విధంగా ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలకు అందించారా? లేదా అని అంచనా వేయటానికి లబ్ధిదారులు, సౌకర్యాలపై కూడా ప్రత్యక్షంగా క్షేత్ర స్థాయిలో కాగ్ సర్వే ఆడిట్ నిర్వహించటం చాలా అరుదైన విషయం. నేటికి కూడా సామాజిక ఆర్థిక సర్వే పూర్తి చేయకపోవడంపై ఆందోళన వ్యక్తం చేసింది. మొత్తం నిర్వాసిత కాలనీల నిర్మాణాలకు 8,581 ఎకరాల భూమి అవసరం కాగా ఇప్పటి వరకు కేవలం 5,824 ఎకరాలు మాత్రమే 2024 ఆగస్టు నాటికి సేకరించారు. మొత్తం నిర్వాసితులకు కేవలం ఒక్క నగదు ప్రయోజనాల చెల్లింపు కోసమే రూ.7,240 కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా కేవలం రూ.841 కోట్లు 14,500 మంది నిర్వాసితులకు మాత్రమే నగదు పరిహారం చెల్లించడం ఎంతో ఆందోళన కలిగిస్తున్నదని పేర్కొన్నది. ఈ ప్రాజెక్టు వల్ల 22 రెవెన్యూ గ్రామాల్లో 373 నివాస గ్రామాలు మునిగిపోనున్నాయి. ఈ ముంపు వల్ల 1,06,006 కుటుంబాలు ప్రభావితం కానున్నాయని తేల్చినప్పటికీ వారికి చట్ట ప్రకారం ఇవ్వాల్సిన భూమికి-భూమి, ఆర్థిక పరిహారం, ఉపాధి కల్పన, పునరావాసం కల్పించటంలో పాలకులు తీవ్రంగా విఫలమయ్యారని, నిర్వాసితుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహించడమేగాక...అత్యంత అమానవీయమైన పద్ధతిలో వ్యవహరించారని స్పందించింది. మొదటి దశగా రూ.13,262 కోట్ల అంచనా వ్యయంతో 213 పునరావాస కాలనీలు (ఆర్ అండ్ ఆర్) నిర్మించాలని నిర్ణయించినా 2023 మార్చి నాటికి కేవలం 26 కాలనీలలో 11,507 ఇళ్లను మాత్రమే పూర్తి చేశారు. కేవలం 6,216 మంది నిర్వాసితులను మాత్రమే ఆర్ అండ్ ఆర్ కాలనీలకు తరలించారని తెలిపింది. ఇంకా 138 ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో ఇంకా పనులే ప్రారంభం కాలేదు. పూర్తయిన కాలనీలో కాగ్ నిర్వహించిన ప్రత్యక్ష సర్వే ప్రకారం నిర్మించిన ఇళ్ల గోడలపై పగుళ్లు, పైకప్పుల్లో చెమ్మ, ఫ్లోరింగ్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని తెల్పింది. తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ కనెక్షన్లు, అంతర్గత రోడ్లు నామమాత్రంగా ఉన్నాయి. 42 శాతం ఆర్ అండ్ ఆర్ కాలనీలకు పాఠశాలలు లేవు. నిర్మించినవి పని చేయడంలేదు. 83 శాతం పిల్లలకు ఆటస్థలాలు లేవు. 84 శాతం కాలనీల్లో అంగవాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు లేవు. ఉన్నవి కూడా పనిచేయడం లేదు. పశువైద్య కేంద్రాలు ఒకటి కూడా లేదు. ఆఖరికి 67 శాతం కాలనీలకు ఉచిత రేషన్ అందించే చౌకధరల దుకాణాలను కూడా ఏర్పాటు చేయలేదు. చాలా చోట్ల శ్మశానవాటికలనూ నిర్మించలేదు. పైపెచ్చు ఈ మౌలిక సదుపాయాలేవీ అవసరం లేదని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం చూస్తే నిర్వాసితుల యెడల తెలుగుదేశం, వైసిపి పాలక వర్గాలు ఎంత కర్కశంగా వ్యవహరిస్తున్నాయో అర్థమవుతుంది. సర్వేలో మరికొన్ని ఆందోళనకర అంశాలను కాగ్ గుర్తించింది. 40 శాతం నిర్వాసితులకు నేటికీ భూమి అవార్డు ప్రకటించలేదు. 31 శాతం మందికి భూమికి-భూమి కేటాయించలేదు. 95 శాతం దళిత, గిరిజన యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కూడా ఇవ్వలేదు. చాలా మందికి భూమికి భూమి కింద కేటాయించిన భూమి కూడా సాగుకి పనికిరానిదిగా గుర్తించింది. ఆ భూమికి ప్రత్యామ్నాయ భూమిని కేటాయించకుండా నిర్వాసితులను వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును రెండు ప్రభుత్వాలు ఎలా నిర్వీర్యం చేశాయో అనేక ఉదాహరణలతో నివేదికలో పేర్కొన్నది. 2017-22 మధ్య సంక్షేమ బోర్డుకు వచ్చిన వార్షిక ఆదాయంలో కార్మిక సంక్షేమ పథకాలకు 25.15 శాతం నుండి 0.53 శాతానికి దిగకోయటంతో పాటు పరిపాలన వ్యయాన్ని 5 నుండి 63 శాతానికి పెంచి నిధులను పాలకులు దారి మళ్లించారని ఆందోళన వ్యక్తం చేసింది. 2022 నాటికి కార్మికుల క్లయిమ్‌లన్నీ పూర్తిగా నిలిచిపోవడంతో పాటు నిబంధనలకు విరుద్ధంగా 2,405 కోట్లు రాష్ట్ర ఖజానాలకు తరలించుకుపోయారని తేల్చి చెప్పింది. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (ఎ.పి.ఐ.ఐ.సి) పనితీరుపై అనేక విమర్శలు చేసింది. పారిశ్రామిక పార్కుల్లో నిబంధనల ప్రకారం వ్యర్థాల శుద్ధి కర్మాగారాలను ఏర్పాటు చేయకుండా, మురుగు నీటిని సక్రమంగా శుద్ధి చేసి సురక్షితంగా పారేలా చూడకుండా రెడ్ కేటగిరి పరిశ్రమలకు భూ కేటాయింపులు జరపటాన్ని తీవ్రంగా తప్పుపట్టింది. పర్యాటక రంగంలో ఏర్పాటు చేసిన హోటళ్లు, రెస్టారెంట్లు, రిసార్టులు, బీచ్ ఫ్రంట్ వంటి పిపిపి ప్రాజెక్టులన్నీ ఒప్పందాలు ఉల్లంఘించి లీజులు చెల్లించకుండా కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఎగనామం పెడుతున్నాయని గుర్తించింది. వాణిజ్య పన్నులు, రిజిస్ట్రేషన్, స్టాంపులు, భూ మార్పిడి వంటి వాటిల్లో భారీగా అక్రమాలు చోటు చేసుకున్నట్లు నివేదిక తెల్పింది. కాగ్ వెలువరించిన 6 నివేదికలు తెలుగుదేశం, వైసిపి పాలనలో తీవ్ర స్థాయిలో ప్రజా వనరులు కొల్లగొడుతున్నట్లు స్పష్టం చేస్తున్నాయి. నిర్వాసితుల పట్ల ఈ పార్టీల నిర్లక్ష్యపూరిత వైఖరిని బహిర్గతం చేస్తున్నాయి. ఖనిజ సంపద లూటీని తేటతెల్లం చేస్తున్నాయి. పన్నులు చెల్లించకుండా రాజకీయ అండతో ఎలా ఎగ్గొడతారో తెలియజేస్తున్నాయి. ఈ దోపిడీలో తెలుగుదేశం కూటమికి, వైసిపికి మధ్య ఎలాంటి తేడా లేదని కాగ్ నివేదికలు బట్టబయలు చేస్తున్నాయి.

# కలివేరు గ్రామంలో రైతు వేదికలో ఆత్మ కమిటీ ట్రైనింగ్ క్లాసులు.



చర్ల మార్చి 11 నిర్భయ వార్త ప్రతినిధి.: చర్ల మండలం కలివేరు గ్రామంలో బుధవారం రైతు వేదిక వద్ద జరిగిన ఆత్మ కమిటీ ట్రైనింగ్ క్లాసులలో ఆత్మ కమిటీ చైర్మన్ ఇందులో గోపాల బుచ్చిబాబు మాట్లాడుతూ వ్యవసాయం ఆధునిక సాంకేతిక సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం రైతులను చైతన్యవంతులను చేసి నూతన వ్యవసాయ ఉత్పత్తులపై అవగాహన ఉ




ండాలని దొడ్డిలో కూరగాయల మొక్కలు పాదులు వేసుకుని ప్రతి ఇంటిలో ఒక నాలుగు కొబ్బరి చెట్లు పెంచాలని ప్రతి ఇంట్లో చిన్న అవసరాల కోసం కోళ్ల పెంపకం పెద్ద అవసరాల కోసం మేకలు గొర్రెలు పెంచుకోవాలని కనీస అవసరాలు తీర్చడానికి ఇవి ఉపయోగపడతాయని వరి నాటిన పది రోజుల తదనంతరం అజూల నాచు జాతి ప్రతి ఎకరాకు 250 గ్రాములు చొప్పున వేసుకుంటే వరిలో 70% కలుపు నివారణ 60 శాతం నీరు ఇంకా కొండ కాపాడుతుందని వచ్చే రోజులు పత్తి వ్యవసాయం చేసే రైతులకు సమయం వస్తుందని విత్తనాలు కొనే సమయంలో ప్రభుత్వం నియమించిన షాపులలోని మేలు జాతి పత్తి విత్తనాలు కొనుక్కొని నాటాలని హెచ్ డి పత్తి విత్తనాలు కొనకూడదని కొంటే కొన్న వారిపైన అమ్మిన వారి పైన శిక్ష తప్పదని కలుపు నివారణ కోసం మన రైతులందరూ గ్లైసిల్ వాడుతున్నారని ఆ మందు వాడకూడదని దానివలన మానవ జీవన విధానం మార్చి క్యాన్సర్నకు దారితీస్తుందని వరిలో వెదజల్లే వ్యవసాయాన్ని తేవాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఎం ఏ ఓ ఎస్ లావణ్య తెగడ ఏ ఈ ఓ వినీల సత్యనారాయణపురం ఏఈఓ రామకృష్ణ ఐ టి సి మై రా దా షణ్ముఖ సాయి నాగేశ్వరరావు నవీన్ రైతులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ రేణుక దేవి కళ్యాణోత్సవం



మూడుచింతల పల్లి, నిర్భయవార్త ప్రతినిధి : మేడ్చల్ జిల్లా అలియాబాద్ మున్సిపల్ పరిధి తుర్కపల్లిలో శ్రీశ్రీశ్రీ రేణుక దేవి (ఎల్లమ్మ తల్లి) జమదగ్ని మహర్షి వారి కళ్యాణోత్సవం గువ్వ కిరణ్ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేద పురోహితుల మంత్రోచరణముల మధ్య భక్తిశ్రద్ధలతో అమ్మవారి కళ్యాణం జరుపగా శివసత్తుల బోనాలు, ఒగ్గు కళాకారుల బృందాల ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. కళ్యాణోత్సవంలో భక్త శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై అన్న ప్రసాదములు స్వీకరించారు.

# భూగర్భ జలాలను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత

## అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

## భూగర్భ జలాల సంరక్షణపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం








మేడ్చల్ మల్కాజ్గిరి,నిర్భయవార్త జిల్లా ప్రతినిధి: భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని నీటి ఎద్దడి నివారణకు భూగర్భ జలవనరులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. కేంద్రీయ భూగర్భ జల బోర్డు, జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మేడ్చల్ మల్కాజ్గిరి ఐడీఓసి సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ శాఖల ఇంజనీర్లు, సాంకేతిక సహాయకులకు భూగర్భ జలాల సంరక్షణపై నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భూగర్భ జలాల పరిరక్షణపై శాస్త్రవేత్తలు చేసే పరిశోధనలను క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు కీలకమని తెలిపారు. ఇంకుడు గుంతలు, నీటి కుంటలు వంటి నిర్మాణాల ద్వారా భూగర్భ జలాలను పెంపొందించుకోవచ్చని సూచించారు. ఈ సందర్భంగా సిజిడబ్ల్యుబి శాస్త్రవేత్త డా. పండిట్ మధునూర్ భూగర్భ జలాల సంరక్షణపై సాంకేతిక అంశాలను వివరించగా, సీనియర్ శాస్త్రవేత్త డా. సుధీర్ బాబు భూగర్భ జలాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. జిల్లా భూగర్భ జల అధికారి ఎం. హరీష్ బాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా భూగర్భ జలాల పరిస్థితిని వివరించారు. ఈ కార్యక్రమంలో అక్విఫర్ మేనేజ్మెంట్, భూగర్భ జల గణన నివేదికలను అతిథులు విడుదల చేశారు. సిజిడబ్ల్యుబి శాస్త్రవేత్తలు మాధవ్, యాదయ్య, రాంబాబు, అమన్ జైన్ తదితరులు, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దేవరయాంజాల్‌లో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, విద్యా సామాగ్రి పంపిణీ



తూముకుంట, నిర్భయవార్త జిల్లా ప్రతినిధి: గ్రేటర్ మల్కాజ్గిరి కార్పొరేషన్ పరిధిలోని దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ (ఆర్టీఏ) సభ్యులు భీమిడి జైపాల్ రెడ్డి, రామాలయం మాజీ ధర్మకర్త పట్నం నర్సింహ్మారెడ్డి, సామాజిక సేవకుడు బర్రెంకబాయి శ్రావంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు రాబోయే బోర్డు పరీక్షలను శ్రద్ధగా రాసి మంచి ఫలితాలు సాధించి పాఠశాల, తల్లిదండ్రులు, గ్రామానికి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని భవిష్యత్తులో



ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. గత పది సంవత్సరాలుగా బర్రెంకబాయి శ్రావంత్ రెడ్డి తన తండ్రి బర్రెంకబాయి దేవేందర్ రెడ్డి జ్ఞాపకార్థం పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్లు, జామెట్రీ సెట్స్ పంపిణీ చేస్తూ వస్తున్నారు. ఈ ఏడాది కూడా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు మరియు అవసరమైన విద్యా సామగ్రిని అందజేశారు. ప్రతి సంవత్సరం విద్యార్థులను ప్రోత్సహిస్తున్నందుకు పాఠశాల యాజమాన్యం బర్రెంకబాయి శ్రావంత్ రెడ్డిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రశాంత్ నాయక్, రమేశ్ చంద్ర, శ్రీనివాస్, శశిరేఖ, హేమలత, మంజులత, నిర్మల, జ్యోతి, నాగలక్ష్మి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కళలకు వెబ్‌సైట్ ద్వారా గుర్తింపు.. కలెక్టర్ మను చౌదరి

### ఘట్‌కేసర్ ఫైన్ ఆర్ట్స్ స్కూల్ సందర్శన.. విద్యార్థులతో కలిసి భోజనం



ఘట్‌కేసర్ నిర్భయవార్త జిల్లా ప్రతినిధి: విద్యార్థుల్లోని కళలు మరుగున పడకుండా సరైన గుర్తింపు పొందేలా ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొందించి, అందులో వారి పెయింటింగ్స్‌ను అప్‌లోడ్ చేయాలని మేడ్చల్-- మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సూచించారు. బుధవారం ఘట్‌కేసర్ మండలంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఫైన్ ఆర్ట్స్ స్కూల్‌ను కలెక్టర్ సందర్శించి, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా కూచిపూడి, గిటార్, కీబోర్డ్, పెయింటింగ్ విభాగాలను పరిశీలించి విద్యార్థుల వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు రూపొందించిన పెయింటింగ్స్‌ను వెబ్‌సైట్‌లో ఉంచితే ఆసక్తి గల వారు ఆర్డర్లు ఇచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. మ్యూజిక్ ఇన్‌స్ట్రుమెంట్స్ నేర్చుకున్న విద్యార్థులు ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనేలా చూడాలని సూచించారు. విద్యార్థినులతో మాట్లాడిన కలెక్టర్, వారికి అవసరమైన ఆట వస్తువులు, ఆర్ట్స్ పరికరాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే స్టోర్‌రూమ్‌ను పరిశీలించి నాణ్యమైన ఆహార పదార్థాలనే వినియోగించాలని అధికారులకు సూచించారు.



# అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌కు టీజీఈ జేఏసీ ప్రతినిధుల సన్మానం



మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టరేట్ నిర్భయవార్త జిల్లా ప్రతినిధి: మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈ జేఏసీ) ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్ బి. రవి ప్రకాష్ అధ్యక్షతన ప్రతినిధుల బృందం జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఫైజాన్ అహ్మద్, ఐఏఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సాదరంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు మరియు కార్మిక సంఘాలకు సంబంధించిన వివిధ సమస్యల పరిష్కారంలో పరిపాలన తరఫున సహకారం అందించాలని ప్రతినిధులు అదనపు కలెక్టర్‌ను కోరారు. దీనిపై స్పందించిన అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఉద్యోగుల సమస్యలను సమగ్రంగా పరిశీలించి, పరిష్కారం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం



కోసం పరిపాలన ఎల్లప్పుడూ సహకరిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి. రవి ప్రకాష్ చైర్మన్, టీజీఈజేఏసీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, వై. రమేశ్వర్ గౌడ్ అదనపు జనరల్ సెక్రటరీ, బి. వెంకటేశ్వర్లు కో--చైర్మన్, ఎం. మధన్ రెడ్డి, ఎం. విఠల్, ఎం. శ్రీనివాస్ వైస్ చైర్మన్‌లు, బి. భారత్ కుమార్ డిప్యూటీ సెక్రటరీ, యాదగిరి, మహేష్, శ్రీనివాస్, నాచారయ్య, శ్రీనివాస్ టీఎన్‌జీఓస్ మల్కాజ్గిరి యూనిట్ సెక్రటరీ, కలెక్టర్ కార్యాలయ టీఎన్‌జీఓస్ అధ్యక్షుడు కార్తిక్, సెక్రటరీ అక్షయ్, ఉమాకాంత్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు అన్నప్రాసన,గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు



గజ్వేల్ నిర్భయవార్త ప్రతినిధి :సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో బుధవారం రోజు విద్యానగర్ అంగన్వాడీ 1వ కేంద్రంలో పిల్లలకు అన్నప్రాసన,గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు కార్యక్రమం అంగన్వాడీ టీచర్లు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరయిన సర్పంచ్ దుబ్బాసి భావని బాలకిషన్,ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు అన్నప్రాసన,గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని,పిల్లలు గర్భిణీ స్త్రీలు పోషకాహారం తీసుకోని ఆరోగ్యంగా ఉండాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు నీరుడి రాజు,కొండని లక్ష్మి,దండు కరుణాకర్,కొండని లక్ష్మి నరేష్,అంగన్వాడీ టీచర్స్ జై మునీస,మౌనిక,సుజాత ప్రైమరీ స్కూల్ టీచర్లు,గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# తెలుగు రాష్ట్రాలపై భానుడి ప్రతాపం.. నేడు వాతావరణం ఎలా ఉందంటే..!

వేముల మార్చి 11 నిర్భయవార్త ప్రతినిధి :తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. వచ్చే రెండు రోజులు అధిక ఉష్ణోగ్రతలు నమోదవ్వనున్నట్లు వాతావరణశాఖ హెచ్చరించింది. పగటి వేళ 33 డిగ్రీల నుంచి 40 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ముఖ్యంగా మధ్యాహ్నం సమయంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రజలు బయటకు వెళ్లడానికి భయపడుతున్నారు. నగరాలు,




పట్టణాల్లో వేడి గాలులు కూడా ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయి. ప్రజలు అవసరం లేకుండా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. బయటకు వెళ్లాల్సి వస్తే తగినంత నీరు తాగడం, తలపై టోపీ లేదా వస్త్రం ఉపయోగించడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. ఏపీలోని పలు ప్రాంతాల్లో పగటి పూట అధిక ఉష్ణోగ్రతలతో పాటు రాత్రి సమయంలో ఉక్కపోత ఎక్కువగా ఉంటంతో ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. అయితే వచ్చే వారం నుంచి వాతావరణంలో కొంత మార్పు వచ్చే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంటున్నారు. మార్చి నెల చివరి వారం నాటికి ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని కూడా హెచ్చరించారు. ఏప్రిల్ నెలలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల ప్రజలు ఎండ తీవ్రత నుంచి రక్షణ కోసం జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచించింది.

# డంపింగ్ యార్డు తొలగించి రక్షణ కల్పించండి

ఉమ్మడి వరంగల్ జిల్లా నిర్భయవార్త ప్రతినిధి :అనారోగ్యానికి గురిచేస్తూ ప్రాణాలు బలిగొంటున్న



మడికొండలోని డంపింగ్ యార్డును ఎత్తివేయాలని పర్యావరణవేత్త, సామాజిక సేవకుడు పుల్లూరు సుధాకర్ డిమాండు చేశారు. డంపింగ్ యార్డు తొలగించాలని కోరుతూ మడికొండ చౌరస్తాలో రాంపూర్, ధర్మసాగర్, ఎలుకుర్తి, నర్సింగరావుపల్లి, కుమ్మరిగూడెం, తరాలపల్లి, రాంపేట, కడిపికొండలోని అన్ని కుల సంఘాల ప్రజలు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. గ్రామ సీనియర్ సిటీజన్ పెండ్లి కృష్ణమూర్తి, రాంపూర్ మాజీ సర్పంచి టి.రాంగోపాల్రావు, విజయైవు, విశ్రాంత ఉపాధ్యాయులు పెట్టెం సాంబయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు భూములిచ్చి డంపింగ్ యార్డునుతెచ్చు కున్నట్లయిందనివాపోయారు. డంపింగ్ యార్డులో రసాయనాల ఉత్పత్తితో మంటలు, పొగ వెలువడుతూ క్యాన్సర్, శ్వాసకోశ, చర్మ వ్యాధులతో అనారోగ్యాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీక్షకు ముస్లిం, వైశ్య, ముదిరాజ్, ఏకలవ్య, యాదవ,పద్మశాలీ తదితర సంఘాల నేతలు సంఘీభావం తెలిపారు. సాయంత్రం విశ్రాంత అధ్యాపకులు పెద్ది వెంకటయ్య, కృష్ణమూర్తి, సాంబయ్య, పేపరు రవి నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు.

**ఆవేదనతో యువకుడి ఆత్మహత్యాయత్నం**

డంపింగ్ యార్డు పొగతో ఊపిరాడక నిత్యం నరకం అనుభవించేకన్నా ఒక్కసారి చస్తే అయిపోతుందని రాజ్కుమార్ అనే యువకుడు దీక్షా శిబిరం ఎదురుగా డీజిల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. శిబిరంలో కూర్చున్నవారు అతన్ని వారించి చేతిలో ఉన్న డీజిల్ డబ్బాను విసిరేసి అతనిపై నీళ్లు పోసి సర్ది చెప్పి ఇంటికి పంపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దువ్వ నవీన్, కరుణాకర్రెడ్డి, పోనగోటి వెంకటరావు, మల్లికార్జున్, బొల్లికొండ వినోద్, అల్లం శ్రీనివాస్రావు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు రాజు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాలతో చాపాడు పరిధిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్..

**రికార్డులు లేని 13 వాహనాలు స్వాధీనం**

**రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు కౌన్సిలింగ్**

**అనుమానితులు, పాత నేరస్థుల ఇళ్లలో తనిఖీలు...**

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసుల హెచ్చరిక..**





మైదుకూరు మార్చి 11 కడప నిర్భయవార్త ప్రతినిధి : కడప జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు బుధవారం తెల్లవారుఝామున జిల్లాలోని మైదుకూరు సబ్ డివిజన్ చాపాడు పరిధిలోని చిన్న వరదాయ పల్లి గ్రామంలో " ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా మైదుకూరు డి.ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ పర్యవేక్షణ లోమైదుకూరు రూరల్ సి.ఐ శివశంకర్ ఆధ్వర్యంలో కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. పాత నేరస్తులు మరియు అనుమానితుల ఇళ్లలో, అనుమానిత ప్రాంతాల్లో వేటకొడవళ్లు, బాంబులు మరియు నిషేధిత ఆయుధాల కొరకు అణువణువూ క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. వాహనాల రికార్డులను పరిశీలించారు. తనిఖీ ల్లో రికార్డులు లేని 13 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. తక్కువ ధరకు ఇస్తున్నారని రికార్డులు లేని వాహనాలు కొనుగోలు చేయ వద్దని, కొనుగోలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు సూచించారు. రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు, సస్పెక్ట్ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామస్థులు ఎవరూ ఎలాంటి గొడవలకు పాల్పడకుండా మీరు మీ పనులు చేసుకుంటూ ఆర్థికంగా ఎదిగి పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి లేదా అనుమానితుల సమాచారాన్ని డయల్ 112 ద్వారా పోలీస్ శాఖకు సమాచారమివ్వాలని మైదుకూరు రూరల్ సి.ఐ శివశంకర్ సూచించారు. కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ లో మైదుకూరు అర్బన్ సి.ఐ రమణా రెడ్డి, ఖాజీపేట సి.ఐ వంశీధర్, ఎస్.ఐ లు లక్ష్మీనారాయణ, సుబ్బారావు,ఎస్.ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు ఉచితంగా నాణ్యమైన అధిక దిగుబడి ఇచ్చే విత్తనాలు

గజ్వేల్ నిర్భయవార్త ప్రతినిధి : రైతులకు ఉచితంగా నాణ్యమైన అధిక దిగుబడి ఇచ్చే విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని వ్యవసాయ విస్తరణ అధికారి సౌమ్య అన్నారు. ములుగు,వర్గల్,మర్కుక్ మండలాలలో కూరగాయలు సాగు చేసే రైతులకు కూరగాయల సాగు పెంచాలని ఉద్దేశంతో ఐఐహెచ్ఆర్ బెంగుళూరు వారు విడుదల చేసిన నాణ్యమైన అధిక దిగుబడి ఇచ్చే విత్తనాలను ఉచితంగా రైతులకి ఇవ్వడం జరుగుతుంది. కావున ఆసక్తిగల రైతులు దరఖాస్తు చేసుకోవాలని దానికి సంబంధించిన పత్రాలు,ఆధార్ కార్డు జిరాక్స్,బ్యాంక్ అకౌంట్ జిరాక్స్,పట్టా పాస్ బుక్ జిరాక్స్,పాస్ ఫోటో తీసుకొని ఉద్యాన విస్తరణ అధికారి పి.అరవింద్, 9704389852,ఉద్యాన శాఖ అధికారి, సౌమ్య 8977714433 లను, సంప్రదించాలని తెలిపారు. ఒక రైతుకి 20 గుంటల వరకు కూరగాయలు విత్తనాలు టమాట,మిర్చి,వంకాయ,చిక్కుడు. ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. గురువారము, శుక్రవారం రెండు రోజులు వెళ్లి తీసుకోవాలని రైతులను విజ్ఞప్తి చేశారు.



# పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి

మిర్యాలగూడ నిర్భయవార్త ప్రతినిధి : మిర్యాలగూడ పట్టణంలోని రైతు వేదిక నందు మిర్యాలగూడ డివిజన్ లోని పదవ తరగతి పరీక్ష నిర్వహణ కోసం నియామకమైన ఇన్విజిలేటర్ అందరికీ పరీక్ష నిర్వహణ కొరకు వారికి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వారు మాట్లాడుతూ పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగేటట్లు మరియు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రంలో సెల్ ఫోన్ తో పాటు, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవు. కావున చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, మరియు ఇన్విజిలేటర్స్ పరీక్ష నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా బాధ్యత వహించాలని పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. విద్యార్థులు ఒక పరీక్ష అయిపోయిన తర్వాత మరో పరీక్ష కోసం పాఠశాలకు వెళ్లి సంసిద్ధులు అయ్యేటట్లు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోని అత్యుత్తమ ఫలితాల సాధన కొరకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్ అధికారి యూసుఫ్,డి సి ఈ బి సెక్రటరీ కొమ్ము శ్రీనివాస్, మండల విద్యాధికారులు ధీరావత్ ధర్మానాయక్, లక్ష్మణ్ నాయక్, రవి నాయక్, వెంకన్న, వరలక్ష్మి, ఉపాధ్యాయులు కొర్ర కృష్ణ కాంత్ నాయక్, తావుర్య, తిరుపతి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, సాజిద్ అలీ, దస్తగిరి, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు









# అక్రమంగా కొనసాగుతున్న ఇటుక బట్టీలు!

### లాల్ గడి మలక్పేట్ గ్రామం వద్ద పంట పొలాలకు నష్టం.. అనుమతులపై సందేహాలు

## పట్టించుకోని అధికార యంత్రాంగం

అలియాబాద్ నిర్భయవార్త జిల్లా ప్రతినిధి: మేడ్చల్ జిల్లా అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని లాల్ గడి మలక్పేట్ గ్రామాన్ని ఆనుకొని కొనసాగుతున్న ఇటుక బట్టీలు స్థానిక రైతులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి సమీపంలోని వ్యవసాయ భూముల వద్ద పెద్ద ఎత్తున ఇటుక బట్టీలు నిర్వహించబడుతున్నప్పటికీ అవి సరైన అనుమతులతోనే నడుస్తున్నాయా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇటుక బట్టీల నుండి వెలువడుతున్న దట్టమైన పొగ, బూడిద, ధూళి కారణంగా సమీపంలోని పంట పొలాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని రైతులు చెబుతున్నారు. పొలాల్లో పండుతున్న పంటలపై బూడిద కూర్చుకోవడం వల్ల దిగుబడి తగ్గిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఇటుకల తయారీ కోసం పెద్ద ఎత్తున మట్టిని తవ్వడం వల్ల వ్యవసాయ భూముల సారవంతత కూడా తగ్గిపోతుందని వారు పేర్కొన్నారు. గ్రామానికి సమీపంలో ఇటుక బట్టీలు కొనసాగడం వల్ల వాతావరణ కాలుష్యం పెరిగి స్థానిక ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడుతోందని గ్రామస్తులు అంటున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు శ్వాస సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇటుక బట్టీలు నిర్వహించాలంటే సాధారణంగా సంబంధిత శాఖల నుండి పలు అనుమతులు అవసరం. ముఖ్యంగా రెవెన్యూ శాఖ నుండి భూమి వినియోగానికి సంబంధించిన అనుమతి, మున్సిపాలిటీ లేదా స్థానిక సంస్థల నుండి ట్రేడ్ లైసెన్స్, కాలుష్య నియంత్రణ మండలి (గ్రాశీశ్రీశ్రీబ్ఱశీఅ జశీఅ్‌తీశీశ్రీ దీశ్ఖతీఎ) నుండి 'కన్సెంట్ ఫర్ ఎస్టాబ్లిష్మెంట్' మరియు 'కన్సెంట్ ఫర్ ఆపరేషన్' వంటి అనుమతులు తీసుకోవాలి. అదేవిధంగా కార్మిక చట్టాలకు సంబంధించిన అనుమతులు కూడా అవసరం ఉంటుంది. ఈ అనుమతులు లేకుండా ఇటుక బట్టీలు నడిపితే అవి అక్రమంగా పరిగణించబడతాయి. అందులో భాగంగా లాల్ గడి మలక్పేట్ పరిసర ప్రాంతాల్లో నడుస్తున్న ఇటుక బట్టీలు ఈ అన్ని అనుమతులతోనే కొనసాగుతున్నాయా లేదా అన్న విషయంపై స్పష్టత లేకపోవడం స్థానికుల్లో అనుమానాలను కలిగిస్తోంది. పలుమార్లు అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత రెవెన్యూ శాఖ, మున్సిపల్ అధికారులు మరియు కాలుష్య నియంత్రణ మండలి అధికారులు తక్షణమే స్పందించి ఇటుక బట్టీలపై సమగ్ర విచారణ జరిపి, అక్రమంగా నడుస్తున్నట్లయితే కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే గ్రామానికి సమీపంలోని పంట పొలాలు, పర్యావరణాన్ని రక్షించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## దివ్యాంగులకు ప్రైవేటు సంస్థలలో జీవనోపాధి కల్పించాలి

### సిపిఐ బంటు వెంకటేశ్వర్లు



మిర్యాలగూడ నిర్భయవార్త ప్రతినిధి : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కి మిర్యాలగూడ డివిజన్ పరిధిలో దివ్యాంగులకు ప్రైవేటు సంస్థలలో జీవనోపాధి కల్పించాలని మెమోరాండం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ పరిధిలో దివ్యాంగులు అందు లు శారీరక మరియు బదిరిలు మొదలైన వారు ఉపాధి లేకుండా ఉన్నారని వారికి ప్రభుత్వ సంస్థలలో మూడు శాతం రిజర్వేషన్ కల్పించింది అర్హత ఉన్న దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలలో ఉద్యోగ నియామకాలు చేసుకుని వారికి జీవనోపాధి కల్పిస్తున్నది అదేవిధంగా మిర్యాలగూడ పట్టణంలో ప్రైవేటు సంస్థలు స్థానిక రైస్ మిల్లులు.సిఎంఆర్ మాల్ చెన్నై షాపింగ్ మాల్ జీవి మాల్ డి మార్ట్ రిలయన్స్ మార్ట్ లలిత జ్యువెలరీ మలబార్ గోల్డ్ జ్యువలరీ మొదలైనవి మన మిర్యాలగూడలో అనేక మాల్స్ ఉన్నాయని వారన్నారు తెలంగాణ రాష్ట్రంలో బదిరులకు నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామంలో ప్రభుత్వ బది రుల పాఠశాల కలదు అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో. ఏకైక ప్రభుత్వ బదిరుల జూనియర్ కళాశాల కూడా కలదు అందువలన మన మిర్యాలగూడ డివిజన్ పరిధిలో ఎక్కువగా బధిరులు ఉన్నారని వారన్నారు. జగన్ జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య ఎస్కే షమీం పరమేష్ వేణు అనంతరాజు ఎంఏ అజిత్ సిహెచ్ సిద్ధార్థ మహేష్ మధు శ్రీనివాస్ నాయక్ మౌనిక కవిత రాజు రవి రంజిత్ గౌస్ తదితరులు పాల్గొన్నారు

## వరల్డ్ కిడ్నీ డే సందర్భంగా ఈ నెల 12న కిడ్నీ హెల్త్ అవేర్నెస్ వాకథాన్

విజయవాడ నిర్భయవార్త ప్రతినిధి : మూత్రపిండాల ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు వరల్డ్ కిడ్నీ డే సందర్భంగా నెఫ్రాలజిస్ట్స్ ఆఫ్ విజయవాడ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీ గురువారం ఉదయం 6:15 గంటలకు కిడ్నీ హెల్త్ అవేర్నెస్ వాకథాన్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సూర్యారావుపేటలోని ఆంధ్రప్రదేశ్ నెఫ్రాలజిస్ట్స్ సొసైటీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ నలమాటి అమ్మన్న ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం జరుపుకునే వరల్డ్ కిడ్నీ డే ప్రధాన ఉద్దేశ్యం ప్రజల్లో మూత్రపిండాల ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించడం అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించే అవేర్నెస్ వాకథాన్ ఎగ్జిక్యూటివ్ క్లబ్ సర్వీస్ రోడ్ వద్ద ప్రారంభమై సిద్ధార్థ మెడికల్ కాలేజ్ గ్రౌండ్స్ వరకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవాడ నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర బాబు జెండా ఊపి ప్రారంభిస్తారని చెప్పారు. ప్రస్తుతం జీవనశైలి మార్పులు, మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధుల కారణంగా కిడ్నీ వ్యాధులు పెరుగుతున్నాయని డాక్టర్ అమ్మన్న తెలిపారు. కిడ్నీ వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే తీవ్రమైన సమస్యలను నివారించవచ్చని పేర్కొన్నారు. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, సరైన ఆహారపు అలవాట్లు పాటించడం, తగినంత నీరు తాగడం, వ్యాయామం చేయడం వంటి ఆరోగ్యకరమైన జీవన విధానాలు కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రముఖ నటి, మోటివేషనల్ స్పీకర్ మౌబానీ సర్కార్ మాట్లాడుతూ, కిడ్నీ సంరక్షణ పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న ఈ మహత్తర కార్యకమంలో భాగస్వామ్యం కావడం తనకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిడ్నీ హెల్త్ అవేర్నెస్ వాకథాన్ పోస్టర్లను ఆవిష్కరించారు.

## వార్డుల సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ చైర్మన్ పర్యటన

**ప్రతి సమస్య పరిష్కరించే బాధ్యత నాది మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలు**

మిర్యాలగూడ నిర్భయవార్త ప్రతినిధి : బుధవారం మున్సిపల్ చైర్పర్సన్ చిలుకూరి సుధ బాలకృష్ణ , మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ అధికారులతో కలిసి 46వ మరియు 47వ వార్డులను ఆయా వార్డు కౌన్సిలర్లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల ప్రతి వీధిని సందర్శిస్తూ ప్రజలను కలిసి వారి సమస్యలు, పెండింగ్లో ఉన్న పనులు గురించి తెలుసుకున్నారు. ముఖ్యంగా తాగునీటి సమస్యలు, రోడ్ల సమస్యలు మరియు డ్రైనేజ్ సమస్యలు. వంటి అంశాలను పరిశీలించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మిర్యాలగూడ పట్టణ అభివృద్ధి కోసం ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేసిన జర్కోని మమత రాజు



ఇబ్రహీంపట్నం 11నిర్భయవార్త ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మున్సిపాల్టీ పరిధి లో క్రీస్త వాడు లో ఆకస్మిక గా మరణించిన కొండ్రు దాసు కుటుంబని పరామర్శించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం గా 5000 రూ క్వింటల్ బియ్యం అందజేసిన 5 వార్డ్ కౌన్సిలర్ జెర్కోని మమత రాజులి ఈ కార్యక్రమా లో జెర్కోని విరేష్ చింతపట్ల యాదగిరి,చింతపట్ల కిషన్, మల్లెల శివ, కోంఢ్రు కుటుంబ సభ్యులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

### మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ, మహిళా సమైక్య సభ్యురాలు పొత్తూరి శ్రీనివాస సుభాషిని కుటుంబం



బాపట్ల,నిర్భయవార్త ప్రతినిధి : బృందావనం హిందూస్మశాన వాటిక నందు నైట్ వాచ్మెన్ గా పనిచేయుచున్న ఎం, గంగమ్మ కుటుంబమునకు 1700/ విలువైన బియ్యము, కందిపప్పు, నూనెలు, ఉల్లిపాయలు, పసుపు, ఉప్పులు, సబ్బులు మొదలైన నిత్యవసర సరుకులను అందజేయడం జరిగినది. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి గురజాల శ్రీనివాసరావు మాట్లాడుతూ దాతృత్వం ఉన్నదాతల సహకారంతో నైట్ వాచ్మెన్ విధులు నిర్వహిస్తున్న నిరుపేద కుటుంబమునకు సహాయం చేయుట అభినందనీయం అని పుత్తూరు సుభాషిని శ్రీనివాస్ కుటుంబ సభ్యులను అభినందిస్తూ, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఇటువంటి సేవా దృక్పథం కలిగిన వ్యక్తుల సహాయాన్ని అందిస్తూ, సంస్థ మానవత దృక్పథంతో ముందుకు వెళుతున్నదని అన్నారు. పై కార్యక్రమంలో రోజు సేవా సంస్థ సెక్రటరీ పి. ప్రసాదరావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వెలుగుమట్ల పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ: భట్టి విక్రమార్క





మధిర నిర్భయవార్త ప్రతినిధి :ఖమ్మం జిల్లా కేంద్రంలోని వెలుగుమట్లలో పేదల కోసం మోడల్ కాలనీ నిర్మిస్తాం, దేశంలోని ఇతర రాష్ట్రాల వారు వచ్చి చూసే విధంగా మోడల్ కాలనీ నిర్మాణం జరుగుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. వెలుగుమట్లలో పేదలకు పంచగా మిగిలిన 16 ఎకరాల భూమిని తెలంగాణ పబ్లిక్ స్కూల్, ఇతర ప్రభుత్వ విద్యా సంస్థల నిర్మాణానికి ఉపయోగిస్తాం అన్నారు. భూదాన్ భూముల్లో పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడమే కాదు కరెంటు, నీళ్లు, రోడ్లు, ఆసుపత్రి, కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. రేపటి నుంచే గురువారంనాడు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించండి డిసెంబర్ 9 కల్లా మోడల్ కాలనీలో ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలి అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశిస్తున్నాను, ముగ్గురు మంత్రులము కలిసి సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తాం డిసెంబర్ 9 కల్లా నిర్మాణం పూర్తి చేయాలి పాలు పొంగించాలి, సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గృహప్రవేశాలు జరగాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. ఇది పేదల పక్షాన మాకు ఉన్న నిబద్ధత అన్నారు. ఇల్లు కట్టిస్తామని పది సంవత్సరాలపాటు పరిపాలించిన వారు చెప్పిన మాటలు నమ్మి చూసి చూసి పేదల కళ్ళు కాషాయని, వారు ఒక్క ఇల్లు కూడా పంపిణీ చేయలేదని తెలిపారు. అలాంటి వారికి మా ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదన్నారు. ఈ రాష్ట్రంలో జీవించే ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలి అనేది సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని క్యాబినెట్ ఆలోచన అన్నారు. ఆ ఆలోచనలో భాగంగానే రాష్ట్రంలో పేదవారి కోసం నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు 22,500 కోట్లు ఒకేసారి మంజూరు చేసి చేసే చరిత్రలోనే రికార్డు సృష్టించిన ప్రభుత్వం తమది అనే డిప్యూటీ సీఎం తెలిపారు. ఇలాంటి ప్రభుత్వంపై కావాలని పేదలకు మేలు జరగవద్దని కొద్దిమంది బురద జల్లుతున్నారు అని డిప్యూటీ సీఎం ఆరోపించారు. గత కొన్ని సంవత్సరాలుగా మాఫియా వెలుగుమట్లలో పేదల నుంచి డబ్బులు వసూలు చేసింది వారికి కనీస సౌకర్యాలు లేకుండా సమాంతర వ్యవస్థను ఏర్పాటు చేసింది, పేదలు ఆత్మగౌరవంతో బతికేలా చేయాలని వెలుగుమట్లలో అవసరమైన చర్యలను ప్రభుత్వం చేపట్టింది అన్నారు. పేదలు చట్టబద్ధంగా న్యాయబద్ధంగా ఆత్మ గౌరవంగా బతికేందుకు ఎన్ని కోట్లయినా ఖర్చు చేసేందుకు ప్రజా ప్రభుత్వం వెనుకాడదని తెలిపారు. వెలుగుమట్లలో అర్హత కలిగిన 412 మందిని గుర్తించి తన తమ భేదం లేకుండా జిల్లా పట్టాలు పంపిణీ చేసి ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. వివిధ జిల్లాల్లో ఉన్న 101 మంది పేదలకు వారి గ్రామాల్లో ఉన్న స్థలాల్లో ఇందిరమ్మ నిర్మాణానికి అనుమతి పత్రాలు మంజూరు చేసినట్టు తెలిపారు. పేదలనిసహాయతను అడ్డుపెట్టుకొని బతికే మాఫియా శక్తులను దరిదాపుల్లోకి రానివ్వద్దని పేదలకు, అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు.



# విద్యార్థుల చదువులను అవమానపరిస్తే సహించం...

## వైవియు అధికారుల వైఖరికి నిరసనగా ఈ నెల 13 న వైవియు బంద్...

## వైవియులోనే కాన్వకేషన్ నిర్వహించాలి..

## ఆర్ఎస్ఎఫ్, వైవియు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో వైవియు లో నల్ల జెండాలు, బెలూన్స్ తో నిరసన....




కడప నిర్భయవార్త ప్రతినిధి : విద్యార్థుల చదువులను అవమానపరిస్తే సహించేది లేదని, వైవియు అధికారుల వైఖరికి నిరసనగా ఈ నెల 13 న బంద్ నిర్వహిస్తున్నట్లు ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్, వైవియు పరిరక్షణ కమిటీ కన్వినర్ అమృత్ కుమార్, కో- కన్వినర్ భరత్ సింహ తెలిపారు. బుధవారం వైవియు లో విద్యార్థులతో కలిసి నల్ల జెండాలు చేతబట్టి, బాలూన్స్ పట్టుకొని ఆందోళన నిర్వహించారు. అనంతరం ప్రధాన గేట్ వద్ద నుండి పరిపాలన భవనం వరకు ర్యాలీ చేపట్టారు. యూనివర్సిటీ లోనే కాన్వకేషన్ నిర్వహించాలని, ప్రైవేట్ కళ్యాణ మండపంలో వద్దంటు పెద్ద ఎత్తున నినాదాలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు ఎంతో ఉన్నత ఆశయాలతో తమ చదువులు పూర్తి చేసుకొన్న, డిగ్రీ పట్టాలు మాత్రం యూనివర్సిటీ లో కాకుండా ప్రయివేట్ కల్యాణ మండపం లో నిర్వహించడం చాలా దారుణ విషయం అన్నారు. ఎంతో ప్రాముఖ్యత గల యూనివర్సిటీ కాన్వకేషన్ కి గవర్నర్ వస్తున్న సందర్భంగా, యూనివర్సిటీ లోనే కాన్వకేషన్ నిర్వహించడం వలన వైవియుకే మంచి పేరు వస్తుందన్నారు. కానీ వైవియు అధికారులు చేతకానితనం తో వైవియులో నిర్వహించలేమని చేతులెతేశారు అన్నారు. ఇప్పటి వరకు జరిగిన అన్ని కాన్వకేషన్స్ వైవియులో జరిగాయని అన్నారు. కానీ ఇప్పటి వైవియు అధికారుల నిర్లక్ష్యం, అసమర్థత వలన వైవియు లో కాన్వకేషన్ నిర్వహించలేక పోతున్నారని అన్నారు. విద్యార్థులను కలుపుకొని ఇంకా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎఫ జిల్లా అధ్యక్షులు వంశీ, కార్యదర్శి సాయి , వర్కింగ్ ప్రెసిడెంట్ సూర్య వంశీ, శివ, నాయకులు సుదర్శన్ రెడ్డి, వైవియు పరిరక్షణ కమిటీ సభ్యులు జస్వంత్, మల్లికార్జున, ప్రభాస్, శివ, అమర్ తదితరులు పాల్గొన్నారు.

# చేబర్తి ప్రాథమిక పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం



గజ్వేల్ నిర్భయవార్త ప్రతినిధి : సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు, విద్యార్థులే ఉపాధ్యాయులైన వేల అందరినీ ఆకట్టుకున్నారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు నేతృత్వంలో స్వయంపాలన దినోత్సవం లో విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు, డీఈవో గా రుబెన్ ప్రవీణ్, ఎంఈఓ గా రోహిత్, హెచ్ఎం గా లలిత, ఉపాధ్యాయులుగా నాగచరణ్ రామ్ చరణ్ యశ్వంత్ కార్తీక్ మణికంఠ కోటేష్ ప్రణయ్ ప్రభు సాహితీ నిహారిక గాయత్రి, అక్షరేఖ శ్రీవల్లి , రిక్షిత రాజేష్ అభిలాష్, చక్కని ప్రతిభ కనబరిచారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు, ఉపాధ్యాయ బృందం ఉమారాణి జ్యోతి, రాణి, శ్రీధర్ కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన తీదేడు శ్రీ శ్రీ శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**బ్రహ్మోత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు.**
**తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి**




చింతపల్లి-నిర్భయవార్త ప్రతినిధి : శ్రీ శ్రీ శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిసాయని గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు. శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వాహకులు 500 వందలు కొట్టు తులం బంగారం పట్టు అని వినూత్న ప్రయత్నం చేయగా డ్రాలో 686 నెంబర్ తీదేడు గ్రామానికి చెందిన కలగొని అంకులమ్మ చిన్న మల్లయ్య విజేతగా నిలిచారు. తులం బంగారం విజేత కలగొని చిన్న మల్లయ్య దంపతులకు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్ లు శాలువాతో సన్మానించి తులం బంగారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రామలింగేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రతి సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్, గ్రామ పాలక వర్గం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్,గంజాయి వంటి మత్తుపదార్థాల నిర్మూలన పై మార్చి 17,18 డివైఎఫ్ఐ జనచైతన్య జీపు జాతా..



కడప నిర్భయవార్త ప్రతినిధి : డ్రగ్స్,గంజాయి నీ వ్యతిరేకిస్తూ యువతను చైతన్య పరిచే విధంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మార్చి 17,18 న రెండు రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా జన చైతన్య జీపు జాతా నిర్వహిస్తున్నట్లు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముడియం చిన్ని వీరనాల శివకుమార్ లు తెలిపారు. బుధవారం కడప జిల్లా కార్యాలయం నందు జన చైతన్య జీపు జాతా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం సమాజంలో యువతను పట్టి పీడిస్తున్న మహమ్మారి డ్రగ్స్ మరియు గంజాయి రెండు అన్నారు. వీటి బారిన పడి యువత తమ ఉజ్వల భవిష్యత్ ను నాశనం చేసుకుంటున్నారని అటు తల్లిదండ్రులకు, ఇటు సమాజానికి పనికిరాకుండా పోతున్నారని అన్నారు. వీటిని అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వాల పై ఉందన్నారు. డ్రగ్స్,గంజాయి మాఫియాను నిర్మూలించాలన్నారు. విద్యాసంస్థల వద్ద టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం మత్తుపదార్థాల వినియోగం వల్ల జరిగే అనర్థాలపై పాఠ్యపుస్తకాల్లో ప్రత్యేక పాఠ్యాంశాన్ని చేర్చాలన్నారు. అలాగే ప్రభుత్వాసుపత్రిలో అత్యాధునిక మత్తు విముక్తి కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఏరియాలో క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలని తద్వారా క్రీడలను ప్రోత్సహించాలని అన్నారు. ప్రధానంగా యువత చెడు మార్గాల వైపు ఉపాధి లేకనే ఎక్కువ మొగ్గు చూపే అవకాశం ఉందని కావున ఉపాధి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ఉపాధి కల్పించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జనచైతన్య జీపు జాత ద్వారా యువతను చైతన్య పరుస్తూ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు వంటివి నిర్వహిస్తూ వెళ్తామన్నారు. 17న బద్వేలులో జీపు జాత ప్రారంభమై మైదుకూరు ప్రొద్దుటూరు, జమ్మలమడుగు , కమలాపురం నియోజకవర్గాల మీదుగా వెళుతూ 18వ తేదీ సాయంత్రం జాతా కడపలో ముగుస్తుందన్నారు. ఈ జాతా ను యువత, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గండి. సునీల్, నగర ఉపాధ్యక్షులు పెద్దన్న పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవంకు కదిలి రండి..



వేముల నిర్భయవార్త ప్రతినిధి : వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15 సంవత్సరాలు పూర్తి చేసుకొని 16వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని రేపు అనగా(12.03.2026) గురువారం ఉదయం 10.00 గంటలకు వేముల లోని పార్టీ కార్యాలయంలో ఉదయం 10.00 గంటలకు మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈసందర్భంగా నాగేళ్ల సాంబశివరెడ్డి మాట్లాడుతూ.. పార్టీ అధ్య క్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో గత 15 సంవత్సరాలుగా పార్టీ ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ ప్రజల కోసం సేవలం దించింది. ముఖ్యమంత్రిగా ఆయన ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు అమలు కావడం రాష్ట్ర చరిత్రలో చెరగని ముద్ర వేసింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యుల అందరికీ పేరుపేరునా తెలియ జేయడమేమనగా మన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజకీయ ప్రముఖులతో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి, పార్టీ జెండాను ఎగురవేసి వేడుకలు జరపడం జరుగుతుంది. కావున ప్రతి ఒక్కరు గురువారం ఉదయం 10.00 గంటలకు పార్టీ కార్యాలయం నందు హాజరు కావాలని మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివరెడ్డి కోరడం జరిగినది.

# ఉద్యాన టెక్నాలజీ సమాచార కేంద్రం ఏర్పాటు

## ఉద్యాన వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. రాజి రెడ్డి



గజ్వేల్ నిర్భయవార్త ప్రతినిధి : రాష్ట్రంలోని ఉద్యాన రైతులకు అధునాతన శాస్త్రీయ సలహాలు, సూచనలు అందించేందుకు గాను అన్ని హంగులతో కూడిన ఉద్యాన టెక్నాలజీ సమాచార కేంద్రాన్ని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ప్రధాన పరిపాలన కార్యాలయంలో త్వరలోనే ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నామని శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ డి. రాజిరెడ్డి అన్నారు. ప్రముఖ వ్యవసాయ రంగ నిపుణులు డాక్టర్ దిలీప్ ఉద్యాన వర్సిటీని సందర్శించిన కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. రైతులకు విస్తరణ సేవలు మరింత బలోపేతం చేసేందుకు ఈ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఉద్యాన పంటల్లో టోన్ టెక్నాలజీని పంటల చీడ, పీడల నిఘా, నియంత్రణ తద్వారా దిగుబడి, నాణ్యత పెంపొందించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఉద్యాన పంటల్లో మోడల్ డ్రోన్ వాడకం దేశానికే ఆదర్శంగా ఎదిగేందుకు అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అలాగే ఉద్యాన రంగంలో ఆవిష్కరణల పెంపొందింపు, అంకుర పరిశ్రమల ఏర్పాటుకు ఊతమిచ్చేందుకు హార్టీ ఇన్నోవేషన్ సెంటర్ నెలకొల్పుతామని తెలిపారు. ఉద్యాన రంగంలో మొక్కలు నాటడం మొదలుకొని కోత కోత అనంతరం విలువల జోడింపు వరకు స్టార్ట్ అప్పుల స్థాపనకు మేలైన అవకాశాలు ఉన్నాయని డాక్టర్ దిలీప్ తెలిపారు. రైతులు, విద్యార్థులు, ఔత్సాహికులకు ఇవి బాగా ఉపయోగపడతాయని అన్నారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్టర్ డాక్టర్ భగవాన్, హార్టికల్చర్ డీన్ డాక్టర్ జె. చీనా, పరిశోధన సంచాలకులు డాక్టర్ డి. లక్ష్మీనారాయణ, విస్తరణ సంచాలకు డాక్టర్ సురేష్ కుమార్, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎన్ శ్రీనివాసన్, కన్సల్టెంట్ డాక్టర్ వీరాంజనేయులు, డాక్టర్ సునందిని, ప్రొఫెసర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మహిళా, రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి వివేకానంద.

మంచిర్యాల బ్యూరో, మార్చి 11, నిర్భయవార్త ప్రతినిధి :మహిళల, రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని




రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద తెలిపారు.బుధవారం మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఇందారం గ్రామంలో గ్రామైఖ్య సంఘాల భవనాల నిర్మాణానికి భూమి పూజ చేసి, అనంతరం చెన్నూర్ పట్టణంలో మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వివిధ వ్యాపారాల్లో అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో గ్రామైఖ్య సంఘాల భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.రైతుల సంక్షేమం కోసం రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో బస్ డిపో ఏర్పాటు, త్రాగునీటి సరఫరా, రహదారి విస్తరణ వంటి అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై కేంద్రం వెంటనే స్పందించాలి: ఎంపీ వంశీకృష్ణ.

మంచిర్యాల, మార్చి 11, నిర్భయవార్త ప్రతినిధి :దేశంలో ఎల్పీజీ, యూరియా సరఫరా సమస్యలు, పరిశ్రమల మందగమనం వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం పార్లమెంట్ ఆవరణలో మీడియాతో మాట్లాడారు. ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను



గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.దేశంలో ఆటోమొబైల్, టెక్స్టైల్, హోటల్ రంగాలు మందగమనంలోకి వెళ్లాయని, దీనివల్ల వేలాది మంది ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే జొమాటో, జెప్టో వంటి యాప్‌ల ద్వారా పనిచేస్తున్న గిగ్ వర్కర్ల ఉపాధి కూడా ప్రమాదంలో పడే అవకాశముందని పేర్కొన్నారు.గతంలో యూరియా సరఫరాలో జరిగిన గందరగోళం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని గుర్తుచేసిన ఆయన, ప్రస్తుత ఎల్పీజీ, ఎల్ఎన్జీ సమస్యలు కొనసాగితే యూరియా కొరత కూడా తలెత్తే ప్రమాదం ఉందన్నారు. ఈ పరిస్థితిపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై టిడిపి నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రం ఎన్నో పోరాటాలు, త్యాగాల ఫలితంగా ఏర్పడిందని, దాన్ని అవమానించేలా మాట్లాడటం సరైంది కాదన్నారు. తెలంగాణ ఏర్పాటుపై కాకుండా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చకు ముందుకు రావాలని సూచించారు.

## పరిసరాలను పరిశుభ్రం




ఇబ్రహీంపట్నం 11 నిర్భయవార్త ప్రతినిధి : ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఇబ్రహీంపట్నం బొంతపల్లి కుంట దగ్గర ఉమెన్ ఫర్ ట్రీస్ అనే కార్యక్రమం చేసి ఎస్ ఎస్ జి మహిళతో చెట్లకు నీళ్లు పట్టడం జరిగింది అలాగే పబ్లిక్ టాలెంట్ విజిట్ చేసిరిపేరు చేయడం జరిగింది. ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ అధికారు లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## భూసార పరిరక్షణ సేంద్రీయ పద్ధతి రైతులకు అవగాహన కల్పించిన అధికారులు

ఇబ్రహీంపట్నం 11 నిర్భయవార్త ప్రతినిధి : ATMA RLP కార్యక్రమం లో భాగంగా దండు మైలారం గ్రామ




పంచాయతీ కార్యాలయం లో ప్రకృతి వ్యవసాయం, సమగ్ర పంటల యాజమాన్యం రైతులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. వరి లో నూతన వశీగడాలు, సేంద్రీయ పద్ధతి లో భూసార పరిరక్షణ కు డికంపోసర్, జీవామృతం, బీజామృతం వాడకం, పురుగు తెగుళ్ల నివారణకు నీమాస్త్రం, అగ్నియాత్రం, బ్రహ్మాస్త్రం తయారీ ఉపయోగించే విధానాన్ని చిత్తపూర్ ఎన్జీవో రిసోర్స్ పర్సన్ అన్నపూర్ణ వివరించారు. రాయితీ పై రైతులు రోటోవేటర్లు ఉ పవర్ టిల్లర్లు, మహిళా సంఘాలకు/ పిఎసిఎస్ కు 40% సబ్సిడీ పై డ్రోన్ తీసుకునే అవకాశం ఉందని వ్యవసాయ అధికారి విద్యాధరి తెలిపారు. తదుపరి దండుమైలారం సర్పంచ్ నరేష్ గౌడ్ రైతులకు సాయిల్ హెల్త్ కార్డ్స్ పంపిణీ చేశారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, యాంత్రీకరణ ఉపయోగించాలని సూచించారు. గ్రామం లో జరుగుతున్న డిజిటల్ క్రాప్ సర్వే పరిశీలించారు. వ్యవసాయ అధికారులు రైతు మంగ శ్రీను చేను వద్ద ఫాస్ఫేట్ సోలుబిలై సిశీగ్ బాక్టీరియా తొ సేంద్రియ ఎరువు తయారీ డెమోన్ స్ట్రేషన్ చేసి చూపించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ నరేష్ గౌడ్, ఉపసర్పంచ్ ఎస్ఎంసి విజయలక్ష్మి, ఏటీఎం ఏ బి టి ఎం కోటేశ్వర్ రావు ప్రకృతి వ్యవసాయ రైతు విడిసి ఎన్జీవో చిత్తపూర్ రిసోర్స్ పర్సన్ అన్నపూర్ణ, పిఎసిఎస్ సెక్రటరీ ధనరాజ్ ఏ ఈ ఓ, సృజన, ఏవో విద్యాధరి, మహిళా సంఘం సిబ్బంది, గ్రామ రైతులు కొమురయ్యా, బుచ్చిరెడ్డి, బీరప్ప, శ్రీను, నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు. ఇట్లు, వ్యవసాయ శాఖ , ఇబ్రహీంపట్నం.




## మున్సిపాలిటీలో 2కే రన్‌ను విజయవంతం

మధిర నిర్భయవార్త ప్రతినిధి : అందరి భాగస్వామ్యంతో మధిర మున్సిపాలిటీ లో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేస్తామని చైర్పర్సన్ సామినేని సుజాత, వైస్ చైర్మన్ కోన ధనికుమార్ అన్నారు. మధిర పురపాలక సంఘం ఆధ్వర్యంలో బుధవారం మధిర పెద్ద చెరువు ట్యాంక్ బండి పై 2 కే రన్ నిర్వహించారు. చైర్పర్సన్ సుజాత జెండా ఊపి ప్రారంభించగా కార్యక్రమంలో వైస్ చైర్మన్ కోనా దాని కుమార్ పట్టణ సీఐ డి రమేష్ కమిషనర్ సంపత్ కుమార్ పోలీస్ మరియు మునిసిపల్ సిబ్బంది, వాకర్స్ పాల్గొన్నారు. అనంతరం సామినేని సుజాత మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి 2కే రన్ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని, ప్రజల్లో ఆరోగ్యం పై చైతన్యం పెంచేందుకు





ఇవి దోహదపడతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో సరికొత్త ఆలోచనలతో సృజనాత్మకతను చాటేలా కార్యక్రమాలు అమలు చేస్తామన్నారు. అందరూ కలిసి పరిసరాల పరిశుభ్రతలో భాగంగా ట్యాంక్ బండ్లపై పెరిగిన మొక్కలను తొలగించారు.పట్టణాని పరిశుభ్రంగా తీర్చిదిద్ది మధిర మునిసిపాలిటీకి మంచి పేరు తేవాలన్నారు.ఆడవారిలో సర్వైకల్ క్యాన్సర్ నిరోధం కోసం 14 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన బాలికలకు హెచ్పీవీ వ్యాక్సిన్ తప్పక ఇప్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డుల కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## ఉప్పల్ భగాయత్ అభివృద్ధికి రూ.13 కోట్ల నిధులు మంజూరు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, మార్చి 11నిర్భయవార్త ప్రతినిధి :ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ భగాయత్ ప్రాంత అభివృద్ధికి ముఖ్యమైన అడుగు పడింది. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారం, కృషితో ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పలుమార్లు సమర్పించిన వినతి పత్రాలను పరిశీలించిన హెచ్ఎండిఏ అధికారులు మొత్తం రూ.13.00 కోట్ల నిధులను వివిధ అభివృద్ధి పనుల కోసం మంజూరు చేశారు.ఈ నిధులలో భాగంగా రూ.3 కోట్ల 40 లక్షలతో ఆధునిక సదుపాయాలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు చేపట్టనున్నారు. అలాగే రూ.9 కోట్ల 60 లక్షల వ్యయంతో సుమారు 10 కిలోమీటర్ల మేర బ్లాక్‌టాప్ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టి కాలనీలో రహదారి సౌకర్యాలను మెరుగుపరచనున్నారు.ఇక హెచ్ఎండిఏ లేఔట్ పరిధిలోని రోడ్లపై చెత్త పేరుకుపోయి



నివాసితులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, అసోసియేషన్ సభ్యుల విజ్ఞప్తి మేరకు 42 మంది పారిశుద్ధ్య కార్మికులను ప్రత్యేకంగా కేటాయించినట్లు అధికారులు తెలిపారు. దీంతో కాలనీలో పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపడనున్నాయి.అదేవిధంగా లేఔట్‌లో రైతు బజార్ కోసం కేటాయించిన స్థలంలో కూరగాయల వ్యాపారం సక్రమంగా జరిగేలా అభివృద్ధి పనులు చేపట్టాలని, అలాగే సుమారు 8 ఎకరాల పార్కు స్థలానికి చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు, స్ట్రీట్ లైట్స్ పెద్దలు మరియు పిల్లలకు ఆటవిడుపు కోసం అవసరమైన సదుపాయాలు కల్పించాలని ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కోరారు.ఇంకా వెస్ట్ సైడ్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ, మంచినీటి సరఫరా వంటి పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ఆయన సంబంధిత అధికారులతో చర్చించి త్వరితగతిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## నీ పాలన మెచ్చితిమయ్యా సర్పంచ్ సాబ్

**హంగులు ఆర్భాటాలు లేకుండా సజావుగా సాగుతున్న సర్పంచ్ లాలాపేట బందయ్యా పాలన**

**అధికారగర్వం తలకెక్కకుండా ప్రజల్లో మమేకమై చేస్తున్న నిజాయితీ పాలన**

**సర్పంచ్ లాలపేట బందయ్యా నూతన పాలకవర్గం పై మన్మరి ప్రజల ప్రశంసలు**

హైదరాబాదు నిర్భయవార్త ప్రతినిధి : అధికారం ఉన్నప్పుడు ఒక లెక్క, అధికారం లేనప్పుడు ఒక లెక్క ఉండడం గొప్ప కాదు.అధికారం ఉన్నా



లేకపోయినా ఒకేలా ఉండడం గొప్ప. అధికారం లేనప్పుడు మామూలుగా ఉండి,అధికారశీ వచ్చి ఒంటిపైకి కద్దర్ శేట్ వచ్చిందంటే ఆర్భాటం చేసుకుంటూ పని ఉన్నా లేకపోయినా మండలానికి గ్రామానికి తిరిగే సర్పంచ్ లను ఎంతో మందిని మండలంలో చూస్తుంటాం కానీ అధికారం వచ్చిన గర్వం తలకెక్కకుండా సజావుగా ఎప్పటిలాగే తన పని తను చేసుకుంటూ గ్రామ సమస్యలను వెంటుండీ చేయించడమే కాకుండా అవసరమైతే తాను కూడా ఒక చేయి వేసి సమస్యలను పరిష్కరిస్తున్న సర్పంచ్ బందయ్య పరిపాలన సూపర్ అంటున్న గ్రామ ప్రజలు. ఇలాగే తన పదవి కాలం ఉన్నంతవరకు అభివృద్ధిపై దృష్టి పెట్టి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ ది బెస్ట్ సర్పంచ్ గా పేరు తెచ్చుకోవాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా ఈరోజు ప్రభుత్వ పారశాల ఆవరణంలో పనులు, వాటర్ ట్యాంక్ శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లాలాపేట బందయ్య సెక్రటరీ శివకుమార్ గౌడ్, రంగాపురం వెంకటేష్, అర్జునయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది, నరసింహులు,మీదేంగూడెం రామచంద్రయ్య, రాజలింగం, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సన్నిధానం లో సీసీ కెమెరాల ఏర్పాటు చేయించిన దాత దొండ వినోద్ రెడ్డి



ఇబ్రహీంపట్నం 11 నిర్భయవార్త ప్రతినిధి : సీసీ కెమెరాల ఏర్పాటు అభినందనీయమని గురుస్వాములు అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని పోల్కంపల్లి గ్రామం అయ్యప్ప సన్నిదానంలో దాత దొండ వినోద్ రెడ్డి సహకారంతో 7 సీసీ కెమెరాలను ఆయనతో కలిసి సన్నిధానం సభ్యులు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. వినోద్ రెడ్డి సహకారంతో. సన్నిదానంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన వినోద్ రెడ్డికి సన్నిధానం స్వాములు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డికి ఉప్పల్ కాంగ్రెస్ నేతల శుభాకాంక్షలు

ఉప్పల్, మార్చి11 నిర్భయవార్త ప్రతినిధి : కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని ఉప్పల్ మాజీ కార్పొరేటర్



మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంజయ్య గుప్తా,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి,బజార్ జగన్నాథ్ గౌడ్, తెల్కల మోహన్ రెడ్డి,లింగం పల్లి రామకృష్ణ,ఈగ ఆంజనేయులు,తుమ్మల దేవి రెడ్డి,డిల్లీ చంద్ర శేఖర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# సినిమా సిత్రం



## మెహందీ.. సందడి!

వేడుకలో విరోష్ జంట జోష్ ఫొటోలు విడుదల చేసిన రష్మిక


టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో లవ్లీ జంటగా గుర్తింపు సొంతం చేసుకున్నారు విజయ్ దేవరకొండ , రష్మిక మందన్న. ఎట్టకేలకు వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. హిందూ , కొడవ సాంప్రదాయ పద్ధతుల్లో ఒక్కటైన ఈ జంట.. తమ పెళ్లి ఫోటోలతో కూడా అందరి దృష్టిని ఆకట్టుకున్నారు.. తమ పెళ్లి ఫోటోలతో సందడి చేసిన ఈ జంట.. పెళ్లికి ముందు జరిగిన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలను రోజుకొకటి చొప్పున రిలీజ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే మొన్నటికి మొన్న సంగీత్ వేడుకకు సంబంధించిన ఫోటోలను షేర్ చేసి అందరి దృష్టిని ఆకట్టుకున్న ఈ జంట.. ఇప్పుడు తాజాగా మెహందీ, ప్రధానం వేడుకలకు సంబంధించిన ఫోటోలను ఎక్స్ ద్వారా పంచుకున్నారు. ఇకపోతే రష్మిక మందన్న మెహందీ పెట్టించుకుంటున్న ఫోటో లను తన సోషల్ మీడియా ఖాతా ద్వారా షేర్ చేస్తూ.."ఇవి మా ప్రధానం, మెహందీ వేడుకలకు సంబంధించిన ఫోటోలు.. ఫిబ్రవరి 25 2026న జరిగిన ఈ సాయంత్రం చాలా పరిపూర్ణంగా మారింది. కానీ చాలా త్వరగా అయిపోయింది. ఇంత అద్భుతమైన సాయంత్రాన్ని సృష్టించిన ప్రతి ఒక్కరికి మా తరఫున ప్రత్యేక ధన్యవాదాలు" అంటూ రాసుకొచ్చింది రష్మిక మందన్న . ప్రస్తుతం రష్మిక షేర్ చేసిన ఈ మెహందీ వేడుకకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.



## శ్రియారెడ్డి..వేరే ఓజీ!

మార్షల్ ఆర్ట్స్ లో మెరుపులు

నెగిటివ్ రోల్స్‌తో ఆకట్టుకుంటున్న సీనియర్ నటి



పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ అంటేనే మార్షల్ ఆర్ట్స్ నాన్ చాక్ విద్యలో నిపుణుడు. ఆయన వెండితెరపై నాన్ చాక్ తిప్పుతుంటే థియేటర్లు దద్దరిల్లాల్సిందే. పవన్ కల్యాణ్ ఓజీ చిత్రంలో నటించిన నటి శ్రీయా రెడ్డి మార్షల్ విద్యలలో పవర్‌స్టార్‌నే మించిపోయి ఫీమేల్ OG అనిపించుకుంటోంది. నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రలైనా, ఎమోషనల్ రోల్స్ అయినా తనదైన ముద్ర వేయడం శ్రీయాకు వెన్నతో పెట్టిన విద్య. ఇటీవల OG చిత్రంలో నెగెటివ్ షేడ్ ఉన్న పాత్రలో శ్రీయ రెడ్డి అదరగొట్టేసారు. శ్రీయా రెడ్డి కెరీర్ జర్నీని పరిశీలిస్తే.... విశాల్ తో కలిసి పొగరు సినిమాలో ఈ బ్యూటీ పోషించిన నెగిటివ్ షేడ్ ఉన్న పాత్ర విమర్శకుల ప్రశంసలు అందుకుంది. కంచివరం వంటి కళాత్మక చిత్రంతో పాటు ఇటీవలి కాలంలో ఓటీటీలో సెన్సేషన్ క్రియేట్ చేసిన సుడల్ వెబ్ సిరీస్ లోను శ్రీయా నటనలోని వైవిధ్యాన్ని చాటుకున్నారు. సలార్ పార్ట్ 1`లో రాధా రమగా కనబరిచిన పవర్‌ఫుల్ నటన టాలీవుడ్‌లో గ్రాండ్ రీఎంట్రీని ఇచ్చింది. ప్రస్తుతం శ్రీయా రెడ్డి తన కెరీర్‌లో అత్యంత కీలకమైన క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న `సలార్ 2: శౌర్యాంగ పర్వం`లో కూడా తన పవర్‌ఫుల్ పాత్రను రిపీట్ చేస్తున్నారని సమాచారం. ఈ సినిమా 2026 చివరి నాటికి ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది. తమిళం తెలుగు రెండు భాషల్లోను శ్రీయా రెడ్డి తన హవా కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం కోలీవుడ్‌లో రెండు భారీ వెబ్ సిరీస్‌లు, ఒక ఫీచర్ ఫిల్మ్ షూటింగ్ దశలో ఉన్నాయి. ప్రధానంగా `సలార్ 2 వంటి పాన్‌ఇండియా సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత చేరువ కావాలని శ్రీయా చూస్తున్నారు. తన మార్షల్ ఆర్ట్స్ నైపుణ్యం, స్క్రీన్ ప్రెజెన్స్‌తో యాక్షన్ క్వీన్ గా ఇటు సినీ వర్గాలు, అటు అభిమానులకు శ్రీయా రెడ్డి సర్ ప్రైజ్ ఇవ్వబోతున్నారు.

## అంతకు మించి






పవన్ కల్యాణ్‌హీరోగా హరీశ్‌శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న తాజా చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. ఉగాది సందర్భంగా మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ మూవీ సెన్సార్ పూర్తి చేసుకోగా ఎలాంటి కట్స్ లేకుండా యూ/ఏ సర్టిఫికెట్ వచ్చినట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఈ మూవీ రన్ టైమ్ 2 గంటల 34 నిమిషాలుగా నిర్ణయించారు. పవన్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్న ఈ సినిమా కోసం ఇప్పటికే పాటలు, పోస్టర్లతో అంచనాలు పెంచేసిన దర్శకుడు తాజాగా ఓ కామెంట్‌తో వాటిని రెట్టింపు చేశాడు. ఈ మూవీ ఇంటర్వెల్ సీన్ గురించి మాట్లాడిన హరీశ్ శంకర్.. పవన్‌కెరీర్‌లోనే ఇది బెస్ట్ ఇంటర్వెల్ సీన్ అవుతుందని చెప్పాడు. గతంలో గబ్బర్ సింగ్ లో పవన్ ను చూపించిన తీరు ఒక ఎత్తయితే.. ఇందులో అంతకు మించి ఉంటుందని హింట్ ఇచ్చాడు.

## ఉస్తాద్.. హాల్‌చల్

- రేపే థర్డ్ సింగిల్ 'కాలరే ఎత్తరా' రిలీజ్
- పవర్ స్టార్‌కు మరో మాస్ సాంగ్




టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కల్యాణ్ లీడ్ రోల్ లో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్టైనర్ ఉస్తాద్ భగత్ సింగ్ ప్రమోషన్స్ ఫుల్ జోష్ లో జరుగుతున్నాయి. విడుదల తేదీ దగ్గర పడుతున్న వేళ.. వరుస అప్డేట్స్ ఇస్తున్నారు మేకర్స్. తాజాగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న థర్డ్ సింగిల్ 'కాలరే ఎత్తరా' కు సంబంధించిన ప్రోమో విడుదల చేశారు. పవన్ ఎనర్జీ, దేవిశ్రీ ప్రసాద్ ఇచ్చిన పవర్ ఫుల్ బీట్, మాస్ స్టెప్స్ తో ఆ ప్రోమో అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతోంది. పూర్తి లిరికల్ సాంగ్ ను ఈ నెల 12 సాయంత్రం 5 గంటలకు విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. డాషింగ్ డైరెక్టర్ హరీశ్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న ఆ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. పవన్ కల్యాణ్ అభిమానులను దృష్టిలో పెట్టుకుని దర్శకుడుప్రత్యేకంగా మాస్ ఎలిమెంట్స్ ను యాడ్ చేసినట్లు తాజాగా విడుదలైన సాంగ్ ప్రోమో చూస్తే స్పష్టంగా తెలుస్తోంది. ముఖ్యంగా థియేటర్లలో అభిమానులు కోరుకునే ఎలివేషన్ సీన్స్, స్టైలిష్ డ్యాన్స్ మూమెంట్స్ ఉండనున్నాయని క్లియర్ గా అర్థమవుతుంది. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ అందించిన ఎనర్జిటిక్ ట్యూన్ కు గాయకుడు రామ్ మిర్యాల తన వాయి స్ తో మరింత జోష్ తెచ్చారు. ప్రముఖ లిరిసిస్ట్ కాసర్ల శ్యామ్ లిరిక్స్ అందించగా.. మాస్ ప్రేక్షకులను అలరించేలా పాట ఉండనున్నట్లు ప్రోమో ద్వారా తెలుస్తోంది. ఇక ఈ మూవీ సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది.. ఒక్క కట్ లేకుండా ఈ మూవీకి యు/ఎ సర్టిఫికెట్ అందజేసింది సెన్సార్ బోర్డు.



- ఐకాన్ స్టార్‌తో నటించాలని ఉంది
- మనసులో మాట బయటపెట్టిన రితికా

## ..అదే నా కోరిక!

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ డైరెక్షన్‌లో సన్ పిక్చర్స్ అధినేత కళానిధి మారన్ నిర్మిస్తున్న భారీ పాన్ వరల్డ్ మూవీలో నటిస్తున్నాడు. దీనికి సంబంధించిన షూటింగ్ శర వేగంగా జరుగుతోంది. దీపిక పదుకునే మెయిన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీలో రష్మిక మందన్న, మృణాల్ ఠాకూర్ కూడా నటిస్తున్నారని తెలుస్తోంది. వచ్చే నెల గ్లింప్స్‌ని రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇక ఈ సినిమాతో పాటు బన్నీ మరో రెండు క్రేజీ ప్రాజెక్ట్‌లకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం తెలిసిందే. ఇదిలా ఉంటే పాన్ ఇండియా స్థాయి క్రేజ్‌ని సొంతం చేసుకుని హాట్ టాపిక్‌గా మారిన ఐకాన్ స్టార్‌పై కర్చీఫ్ వేసేస్తోంది మిరాయ్ పాప రితికా నాయక్. ప్రస్తుతం ఆనంద్ దేవరకొండ హీరోగా మిథున్ వరదరాజ కృష్ణనన్ రూపొందిస్తున్న ద్విభాషా చిత్రం డ్యుయెట్`తో పాటు మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటిస్తున్న హారర్ థ్రిల్లర్ `కొరియన్ కనకరాజు`లో నటిస్తోంది. ఇందులో `కొరియన్ కనకరాజు ఈ సమ్మర్‌కు రిలీజ్‌కు రెడీ అవుతోంది. రెండు క్రేజీ ప్రాజెక్ట్‌లలో నటిస్తున్న రితికా నాయక్‌కు ఓ డ్రీమ్ ఉందట. అదేంటంటే ఎప్పటికైనా ఐకాన్ స్టార్ సినిమాలో నటించాలన్నదే తన డ్రీమ్ అంట. అల్లు అర్జున్ సినిమాలో చిన్న రోల్ అయినా సరే నటించడానికి తనకు ఎలాంటి అభ్యంతరం లేదని చెబుతోంది. మరి బన్నీ.. రితిక డ్రీమ్‌ని గుర్తించి తన సినిమాల్లో అవకాశం కల్పిస్తాడా? అన్నది వేచి చూడాల్సిందే.

Edited, Printed, Published and Owned by Bavanari Ravi kumar. Printed at M/s Manikanta Enterprises, H.No.4-207/12, Balaji Enclave, Jillelguda Village, Saroornagar Mandal, Dist.Rangareddi, Telangana State. Published at H.No.4-207/12, Balaji Enclave, Jillelguda Village, Saroornagar Mandal, Dist.Rangareddi, Telangana State. Editor: Bavanari Ravi Kumar. RNI No.TELTEL/2014/55197